



# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 04-03-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 152 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## స్థానిక సమరానికి
# సన్నద్ధంకండి

- నెలాఖరులోగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు పూర్తిచేయాలి
- స్థానిక ఎన్నికల నిర్వాహణ దేశానికే ఆదర్శం కావాలి
- స్థలాల గుర్తింపు, ప్లాట్ల అభివృద్ధిని గడువులోగా పూర్తి చేయాలి
- వెనకబడ్డ జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించాలి
- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



అమరావతి: నెల రోజుల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాలని అధికారులకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. నెల రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు చెప్పినట్లు గుర్తు చేశారు. నెలాఖరులోగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం నియంత్రించాలనే ఆర్డినెన్స్ తెచ్చామన్నారు. అంగిట బెల్లం ఆత్మలో విషం.. ఇది బాబు నైజం పోలీసు యంత్రాంగం తరువాయి 2లో..

## ముందుజాగ్రత్త చర్యలతోనే
# కరోనా నియంత్రణ

- భయపడాల్సిన పని లేదు
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీః కరోనా వైరస్ విషయమై ఆందోళన చెందొద్దని ప్రధాని మోదీ ప్రజలకు సూచించారు. అందరం కలిసికట్టుగా పోరాడి వైరస్ వ్యాప్తి చెందకుండా నివారిద్దమన్నారు. దేశంలో రెండు కరోనా వైరస్ కేసులు నమోదైన వేళ.. ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. తరువాయి 2లో..



# అధికారం లేక బాబుకు మతిభ్రమించింది

## ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆర్కే రోజా

తాడేపల్లి : అధికారం పోవడంతో టీడీపీ నేతలు పిచ్చెక్కి మాట్లాడుతున్నారని ఏపీఐఐసీ ఛైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆర్కే రోజా విమర్శించారు. కల్లు తాగిన కోతుల్లా టీడీపీ నేతలు మాట్లాడుతున్నారన్నారు. మంగళవారం తాడేపల్లి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రోజా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమకు నచ్చిన బ్రాండ్స్ లేవని టీడీపీ నేతలు మాట్లాడడం సిగ్గు చేటని, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు తాగుబోతుల సంఘం అధ్యక్షుడిలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేతో శాసనసభలో మద్యం బ్రాండ్స్ గురించి మాట్లాడించిన ఘనత బాబుకే దక్కుతుందన్నారు. మద్యం ధరలు పెరిగితే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినట్లు టీడీపీ నేతలు భాధపడుతున్నారన్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో ఒక్క బెల్ట్ షాపు అయినా తగ్గించారా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 20 శాతం షాపులను తగ్గించారని వివరించారు. బోండా ఉమ లిక్కర్ తరువాయి 2లో..

# అమరావతినే రాజధానిగా కొనసాగించాలి
## అంతర్జాతీయ కోర్టులో ఎన్నారైల ఫిర్యాదు

అమరావతి: రాష్ట్ర రాజధాని విషయంలో వైసీపీ ప్రభుత్వ వైఖరిని మొదటి నుంచి ఖండిస్తున్న ఎన్నారైలు.. తాజాగా మరోముందడుగు వేశారు. వైసీపీ ప్రభుత్వ తీరును అంతర్జాతీయంగా ఎండగట్టేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఎన్నారైలు.. ది హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అమరావతి విషయంలో ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సవాలు చేస్తూ.. యూఎస్ ఎన్నారైల తరపున శ్రీనివాస్ కావేటి ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టులో మార్చి 2న పిటిషన్ దాఖలు చేశారు. అమరావతినే రాష్ట్ర రాజధానిగా కొనసాగించే విధంగా ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసి, అమరావతి రైతులకు న్యాయం చేయాలని పిటిషన్‌లో ఎన్నారైలు కోరారు. కాగా.. అమరావతి తరువాయి 2లో..

# లోక్‌సభ వాయిదా..

న్యూఢిల్లీ: లోక్‌సభలో బడ్జెట్ సమావేశాలు జరుగుతుండగా విపక్షాల సభ్యులు.. బడ్జెట్ అంశంపై కొనసాగుతున్న చర్చను తప్పు దోవపట్టిస్తూ.. పదేపదే వెల్‌లోకి దూసుకొచ్చారు. ప్లేకార్డులను పట్టుకొని, ఢిల్లీ అల్లర్లపై చర్చ జరగాలని పట్టుబట్టారు. బడ్జెట్ సమావేశాల అనంతరం, ఢిల్లీ అల్లర్లపై చర్చిద్దామని స్పీకర్ ఓం బిర్లా సర్దిచెప్పినా వినని విపక్ష సభ్యులు.. సభలో గందరగోళం సృష్టించారు. విపక్షాల ఆందోళనల మధ్యే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకింగ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం, స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

# గుడ్, ఆల్ ది బెస్ట్..

## విశాఖ కలెక్టర్‌కు సీఎం అభినందనలు .. జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్




విశాఖపట్నం : వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు వచ్చే నెలలో 1వ తేదీన మధ్యాహ్నం గం.2-00 లోగా పింఛన్లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో పేదలందరికీ ఇల్లు, పంచాయతీ ఎన్నికలు, కరోనా పట్ల అప్రమత్తత విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఉగాది నాటికి పేదలకు అందించాల్సిన 25 లక్షల ఇళ్లపట్టాలపై చేస్తున్న ఏర్పాట్లపై జిల్లాల వారీగా అధికారులు, కలెక్టర్లతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇళ్లస్థలాల కోసం గుర్తించిన భూముల్లో ప్లాట్ల డెవలప్‌మెంట్ వేగవంతంగా పూర్తిచేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. స్థలాల గుర్తింపు, ప్లాట్ల అభివృద్ధిని అనుకున్న గడువులోగా పూర్తి చేయాలన్నారు.

### జిల్లా కలెక్టర్‌కు సీఎం ప్రశంసలు

విశాఖపట్నం జిల్లాలో పేదలందరికీ ఇల్లు పథకంలో అవసరమైన గృహాలకు సంబంధించిన ప్లాట్లను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్ ముఖ్యమంత్రికి తెలిపారు. స్థల సేకరణ పూర్తయిందని, 20 మంది కాంట్రాక్టర్లతో పనులు చేపట్టామని, జీవీఎంసీ విఎంఆర్‌డిఏ ఇంజనీర్లు నగరంలోని తరువాయి 2లో..








# మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ


- దళారీ వ్యవస్థ నిర్మూలనకే ఆన్‌లైన్ విధానం
- డిప్యూటీ సీఎం పిల్లి సుభాష్ చంద్రబోస్



మధురవాడః మహా విశాఖ అయిదో వార్డు పరిధి మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. గతంలో ఎసిబి దాడులపై వచ్చిన ఆరోపణలపై సబ్ రిజిస్టర్ కార్యాలమును సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించారు, ప్రభుత్వం చేపడుతున్న ఆన్‌లైన్ విదానం గురించి వివరించారు. తరువాయి 2లో..

# వదంతులు నమ్మొద్దు

- ఎల్ఐసీ ఆర్థికంగా దృఢంగా ఉంది
- రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ: భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్ కొట్టివేశారు. ఎల్ఐసీ ఆర్థికంగా దృఢంగా ఉందని మంగళవారం ఆయన రాజ్యసభలో ప్రకటించారు. ఎల్ఐసీ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న వదంతులు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని వైఎస్సార్సీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి తెలిపారు. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ, డెవలప్‌మెంట్ అథారిటీ నిర్దేశించిన సాల్వెన్సీ మార్జిన్ (1.50) కంటే ఎల్ఐసీ సాల్వెన్సీ మార్జిన్ (1.60) అధికంగా ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే పాలసీల సంఖ్య, మొదటి ఏట ప్రీమియం చెల్లింపుల్లో అత్యధిక మార్కెట్ షేర్ కూడా ఎల్ఐసీదేనని ఆయన వివరించారు. ఈ ఏడాది జనవరి 31 నాటికి దేశవ్యాప్తంగా ఎల్ఐసీతో సహా 24 బీమా సంస్థలు విక్రయించిన పాలసీలలో 77.61 శాతం ఒక్క ఎల్ఐసీనే విక్రయించింది. మొదటి ఏట పాలసీ చెల్లింపులలో 70.02 శాతం మార్కెట్ షేర్ ఎల్ఐసీదే అని మంత్రి చెప్పారు. ఎల్ఐసీ క్రమం తప్పకుండా ప్రభుత్వానికి డివిడెంట్ చెల్లిస్తూ వస్తోంది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో 2,610.74 కోట్ల తరువాయి 2లో..

# మట్టిలో మాణిక్యం లిఖిత్

**కరాటే పోటీల్లో ఘన విజయం సాధించిన శ్రీ సంపత్ స్కూల్ విద్యార్థి**



పరవాడ : జీవియంసి 56వ వార్డుపరిధి లంకెల పాలెంలో గల శ్రీ సంపత్ విద్యానికేతన్ స్కూల్లో చదువుతున్న రెండవ తరగతి విద్యార్థి వై.లిఖిత్ గాజువాక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన షిటో రై ఓపెన్ జిల్లా కరాటే ఛాంపియన్ షిప్ 2కె20 టోర్నమెంట్‌లో సబ్ జూనియర్ కేటగిరీలో రెండవ బహుమతి గెలిపొందాడు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిఆర్ఎమ్ చారి, ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి, ఉపాధ్యాయులు వై.లిఖిత్‌ను అభినందించారు.

# గ్రామ సచివాలయాలు పాలనలో ప్రత్యేక పాత్ర




శ్రీకాకుళం : గ్రామ పాలనలో గ్రామ సచివాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ మండలం తోటవాడలో నూతన గ్రామ సచివాలయ భవనానికి మంగళవారం శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి రెండు వేల జనాభాకు ఒక సచివాలయం ఏర్పాటు చేసి ప్రజలకు పాలనను చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నారని చెప్పారు. సచివాలయాల్లో రెవిన్యూ, పంచాయతీ, ఇంజనీరింగు, సర్వే, వ్యవసాయం, పోలీసు తదితర అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులు ఉన్నారని, వారి సేవలు వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు మంచి సేవలు అందించి ప్రశంసలు పొందాలని ఉద్యోగులకు సూచించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఉన్న ముఖ్య మంత్రి రైతు భరోసా, అమ్మ ఒడి, నేతన్న నేస్తం వంటి మంచి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఉగాది నాటికి రాష్ట్రంలో 25 లక్షల మందికి ఇళ్ళ పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. దేశ చరిత్రలో నిలిచిపోయే సంఘటన అన్నారు. మహిళల భద్రతకు దిశ చట్టం తీసుకువచ్చారని చెప్పారు. 21 రోజుల్లోనే అత్యాచారాలకు పాల్పడే వ్యక్తులకు శిక్షణ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలురు, బాలికల క్రికెట్ సంఘం అధ్యక్షులు తమ్మినేని చిరంజీవి నాగ్, బూర్జ మండల ప్రతినిధులు ఖండాపు గోవిందరావు,బీ. రామారావు,గుమ్మడి రాంబాబు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాగర సంగమ స్నానము పోస్టర్ ఆవిష్కరణ



భీమునిపట్నం: రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు క్యాంపు కార్యాలయంలో నృసింహ ద్వాదశి గోవింద సాగర సంగమ స్నానము పోస్టర్‌ను మంగళవారం భీమిలి ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్ ఆవిష్కరించారు.

ఇందులో ఆలయ పూజారి ఆర్ సింగరా చార్యులు, మైలపల్లి షణ్ముఖరావు, జీరు. వెంకట రె డ్డి, హరికిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరదేశిమాంబ అమ్మవారిని దర్శించుకున్న అమర్



అనకాపల్లి : మండలంలో శంఖరం గ్రామంలో మంగళవారం పరదేశిమాంబ అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహించారు. వేకువజామునుండి గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని, మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమర్‌నాథ్ దంతులూరి దిలీప్ కుమార్, గొర్లి సూరిబాబు, తదిరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమర్‌నాధ్‌ను నిర్వాహకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొండా సూరిబాబు, పసుపులేటి రామకృష్ణ, గుడాల మఠిబాబు, తోటా శ్రీనివాస రావు, తోటా గణేష్, బొండా లక్ష్మీనారాయణ, కరణం సన్యాశిరావు, మూర్తి, తోటా సూర్యప్రకాశరావు, ప్రసాద్, విజయాం జనేయ స్వామి సేవాసంఘం సభ్యులు దాడి శ్రీను, తోటా అర్జునరావు, కరణం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# బాలయోగికి ఘననివాళి



యానాం : లోక్‌సభ స్పీకర్ డిమగత జిఎంసి బాలయోగి వర్ధంతి కార్యక్రమాన్ని యానాం ఎ సమాచారశాఖ ఘనంగా నిర్వహించింది. మంగళవారం ఉదయం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయ రోడ్డులో జాతీయ రహదారి వద్ద గల విగ్రహాలకు మున్సిపల్ కమీషనర్ జి గౌరిసరోజ, ఎస్పీ భక్తవత్సలర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యానాం వృద్ధాశ్ర మంలో గల బాలయోగి విగ్రహా నికి పలువురు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 8న కరాయిగుడ, తురాయిగుడ జాతర

అరకులోయ : ఈ నెల 8న అరకులోయ మండలం చినలబుడు పంచాయతీ తురాయిగుడ గ్రామంలో అలెక్ మహిమ జాతర నిర్వహించ నున్నారు. ఈ జాతరని పురస్కరించుకొని తురాయిగుడ, కరయి గుడ,చినలబుడు,గ్రామాల యూత్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించ నున్నట్లు యూత్ కమిటీ సభ్యులు మొస్య.రంజిత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాలీబాల్ టోర్నమెంట్ కు పాల్గొనే ప్రతి జట్టు ప్రవేశ రుసుం 200 రూపాయలు చెల్లించాలి. మొదటి బహుమతి 10,000 రెండవ బహుమతి 5,000 మూడవ బహుమతి 2000 రూపాయలు అని తెలిపారు.పూర్తి సమాచారం కొరకు 9440315251, 6304093636, 8985167186 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలి అన్నారు.

## పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ



కోటవురట్ల : మండలంలోని కోటవురట్ల శివారు రాజగోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మాజీ ఎమ్మెల్సీ, వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ సెల్ అధ్యక్షుడు డివి.సూర్యనారాయణరాజు సందర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధబత్తుల నాగేశ్వరరావు, స్కూల్ హెచ్ఎం లచ్చబాబు, ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ రూప, నాయకులు చామంతుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నాతవరం మండలంలో ఐదు భరోసా కేంద్రాలు

నాతవరం : నాతవరం మండలంలో తొలి విడతగా ఐదు వైయస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని వ్యవసాయాధికారి శైలజ పేర్కొన్నారు. నాతవరం పిచ్చిగంటికొత్తగూడెం, మన్యపురట్ల, గన్నవరం, చెర్లోపాలెంలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రెండో విడత మరో ఐదు చోట్ల కేంద్రాలకు ప్రతిపాదించినట్లు తెలిపారు.

# కల్వర్టు పనులకు మోక్షం

గొలుగొండ : నర్సీపట్నం నుండి కేడిపేట ప్రధాన రహదారిపై కల్వర్టు పనులకు మోక్షం కలిగింది. 2019లో ఎనిమిది కల్వర్టుల నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతి ఇచ్చారు. గత ఏడాది ఏప్రిల్ నాటికి ఐదు కల్వర్టులు నిర్మాణాలు పూర్తి కాగా మరో మూడు అసంపూర్తిగా నిలిచిపోయాయి. వీటి వద్ద వాహనాల రాకపోకలకు వీలుగా వేసిన డైవర్షన్ రోడ్డు అధ్వాన్నంగా మారడంతో చోదకుల అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఎట్టకేలకు వీటి పనులు ఆరంభించారు. ఈ నెలాఖరు నాటికి వీటి పనులు పూర్తి చేస్తామని రోడ్లు భవనాలశాఖ అధికారులు పేర్కొన్నారు.

## కేంద్రం వద్ద పనులు చేస్తున్న దృశ్యం తుప్పలు తొలగింపు



గొలుగొండ : గుండిపాల గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద కేంద్రం వద్ద తుప్పలు, చెత్త తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఈ పనులు వేగంగా చేపట్టారు. చెత్త నుండి సంపద కేంద్రం వద్ద ఈ తుప్పలు పెరిగిపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, ఈ వారం నుండి గ్రామంలో ఉన్న అన్ని వీధుల్లో చెత్తను తీసుకువచ్చి ఈ కేంద్రం వద్ద సేంద్రియ ఎరువులు తయారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



*గ్రేటర్ విశాఖ 38వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వైకాపా నగర కార్యదర్శి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై శంఖుపన చేశారు.*

మొదటి పేజీ తరువాయి

# ముందుజాగ్రత్త చర్యలతోనే కరోనా నియంత్రణ

కరోనా సోకిన వ్యక్తులు కలిసిన వాళ్లందరికీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. కరోనా విషయమై భయపడొద్దని ప్రధాని మోదీ ప్రజలకు సూచించారు. దేశంలో కరోనా వ్యాపించకుండా అందరం కలిసికట్టుగా నివారిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. స్వీయ రక్షణ కోసం తీసుకునే చిన్న చిన్న జాగ్రత్తలు పాటించాలని, ఇవెంతో ముఖ్యమైనవన్నారు. కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు సన్నద్ధ ఎలా ఉందనే విషయమై సమీక్ష నిర్వహించినట్టు ప్రధాని మోదీ తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు కలిసి పని చేస్తున్నాయన్నారు. దేశంలోకి అడుగుపెట్టే వారికి స్క్రీనింగ్ చేయడం, తగిన వైద్యం అందించడం లాంటి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కరోనా బారిన పడకుండా తీసుకోవాల్సిన ప్రాథమిక జాగ్రత్తలను ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. కరోనా వైరస్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా 3 వేల మందికి పైగా మరణించగా.. 88 వేల మందికిపైగా ఈ వ్యాధి బారిన పడ్డ సంగతి తెలిసిందే.

# అమరావతినే రాజధానిగా కొనసాగించాలి

విషయంలో ఎన్నారైలు వేసిన పిటిషన్‌ను కోర్టు స్వీకరించింది. ఇదిలా ఉంటే.. టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ కూడా టీడీపీ నిర్ణయాన్ని స్వాగతించారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన జగన్.. రాజధాని విషయంలో ఒక్కసారిగా మాట మార్చారు. కేవలం ఒక వర్గానికి మేలు చేయడం కోసమే టీడీపీ ప్రభుత్వం రాజధానిగా అమరావతిని ప్రకటించిందని ఆరోపించారు. అంతేకాకుండా అమరావతి ప్రాంతంలో టీడీపీ నేతలు ఇన్‌సైడ్ ట్రేడింగ్ చేశారని ఆరోపిస్తూ.. మూడు రాజధానిల ప్రక్రియను తెరమీదకు తెచ్చారు. ఈ నేపథ్యంలో రాజధానికి భూములిచ్చిన తమ పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్న అమరావతి రైతులకు వైసీపీ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోతోంది. న్యాయం చేయాలంటూ రోడ్లపైకి వచ్చిన రైతులను పోలీసుల సాయంతో అణిచివేసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో మొదటి నుంచి అమరావతి రైతులకు అండగా ఉన్న ఎన్నారైలు.. తాజాగా ఏపీ ప్రభుత్వంపై ఫిర్యాదు చేస్తూ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అంతేకాకుండా అమరావతి ప్రాంతంలో జరిగిన మానవహక్కుల ఉల్లంఘనలను యూఎన్ఓ మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తామని ఎన్నారైలు స్పష్టం చేస్తున్నారు.

# స్థానిక సమరానికి సన్నద్ధంకండి

దీన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలని సూచించారు. డబ్బు, మద్యం పంపినట్లు రుజువు అయితే ఎన్నికల తర్వాత కూడా అనర్హత వేటు, మూడేళ్ల జైలు శిక్ష విధించాలన్నారు. గ్రామాల్లో ఉన్న మహిళా పోలీసు, పోలీసు మిత్రలను ఉపయోగించుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల నిర్వాహణ దేశానికే ఆదర్శం కావాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన నిరోధానికి ప్రత్యేక యాప్. ఏం జరిగినా ఈ యాప్‌లో నమోదయ్యేలా గ్రామ, వార్డు వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాలని సీఎం అధికారులకు సూచించారు.

**అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ పూర్తి చేయాలి**

అర్హులైన పేదలకు ఉగాది నాటికి ఇళ్ల స్థలాల పంపిణీ అంశంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ఉగాది నాటికి పేదలకు అందించాల్సిన 25లక్షల ఇళ్లపట్టాలపై చేస్తున్న ఏర్పాట్లపై జిల్లాల వారీగా అధికారులు, కలెక్టర్లతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇళ్లస్థలాల కోసం గుర్తించిన భూముల్లో ప్లాట్ల డెవలప్‌మెంట్ వేగవంతంగా పూర్తిచేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. స్థలాల గుర్తింపు, ప్లాట్ల అభివృద్ధిని అనుకున్న గడువులోగా పూర్తిచేయాలన్నారు. మంచి చేయకపోగా..మోసం చేశారు. ఈవిషయంలో వెనకబడ్డ జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఉగాది సమీపిస్తున్న నేపథ్యంలో ప్లాట్లను అభివృద్ధి చేసి పంపిణీకి సిద్ధంచేయాలన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్నతాధికారులు పర్యటించి ఇళ్లపట్టాల విషయంలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనుమతులు, ఆర్థిక వనరుల కేటాయింపు విషయంలో జిల్లా కలెక్టర్లు సహా యంత్రాంగానికి అండగా ఉండాలని సూచించారు. 25 లక్షల ఇళ్ల పట్టాలు ఉగాది రోజున ఇవ్వాలన్న ప్రభుత్వ కలను సాకారం చేసేదిశగా.. శరవేగంగా పనిచేయాల్సి ఆవశ్యకత ఉందన్నారు.

**పెన్షన్ల పంపిణీ మరింత వేగవంతం**

అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులకు వారి ఇళ్ల వద్దనే వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఫిబ్రవరి నుంచి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. మార్చి నెలకు సంబంధించి పెన్షన్లు మొదటి రోజునే 92 శాతం పూర్తయ్యాయి. వచ్చే నెలలో మధ్యాహ్నం 2 గంటల సమయానికి పెన్షన్ల పంపిణీ పూర్తిచేయడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలన్నారు. ప్రతి 50 కుటుంబాలకు మ్యాపింగ్ కరెక్టుగా జరగాలన్నారు.

# అధికారంలేక బాబుకు మతి భ్రమించింది

షాప్‌లో వర్కర్‌లా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. టీడీపీ కార్యాలయాలను లోకేష్ మద్యం దుకాణాలుగా మార్చారన్నారు. నారా వారు మద్యాన్ని ఏరులై పారించారన్నారు. మహిళల తాళి బొట్లు తెగేలా చంద్రబాబు మద్యం షాపులు పెంచారని మండిపడ్డారు. బీరును హెల్త్ డ్రింక్ అని గతంలో టీడీపీ నేత జవహర్ పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఇక సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థకు సెల్యూట్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. కేవలం ఒక రోజులోనే దాదాపు 60 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. ప్రజల కోసం పనిచేస్తున్న సీఎం జగన్‌పై టీడీపీ నేతలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారుల మీద దాడులు చేయడం టీడీపీ నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేశినేని నానిపై బుద్ద వెంకన్న బహిరంగంగానే దాడులు చేశరని, అంతేకాకుండా వనజాక్షి జుత్తు పట్టుకొని చింతమనేని కొట్టిన విషయాన్ని ఎమ్మెల్యే ఆర్కే రోజా గుర్తుచేశారు.

# గుడ్, ఆల్ ది బెస్ట్..

గ్రామీణ ప్రాంతంలోని జిల్లా యంత్రాంగం పనులు పూర్తి చేస్తున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి గుడ్, ఆల్ ది బెస్ట్ అంటూ వినయ్ చంద్‌ను ప్రశంసించారు. విశాఖపట్నం నుండి జిల్లా కలెక్టరు వినయ్ చంద్‌తో పాటు జాయింట్ కలెక్టర్లు ఎల్ శివ శంకర్, ఎం. వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ అట్టాడ బాపూజీ, విఎంఆర్‌డిఏ కమిషనర్ పి కోటేశ్వరరావు జడ్పీ సీఈవో నాగార్జునసాగర్, డి పి ఓ ఆర్. గోవిందరావు, పిడి హౌసింగ్ జయ రామ చారి, జివిఎంసి వియంఆర్‌డిఏ అధికారులు పాల్గొన్నారు.

# వదంతులు నమ్మొద్దు

రూపాయలను ఎల్ఐసీ డివిడెండ్ కింద ప్రభుత్వానికి చెల్లించినట్లు మంత్రి తెలిపారు.

కడపలో బ్యాంక్ శాఖలను తగ్గించలేదు

నీతి అయోగ్ ఎంపిక చేసిన ఆశావహ జిల్లాల్లో ఒకటైన కడపలో బ్యాంక్ శాఖలను తగ్గించలేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ థాకూర్ వెల్లడించారు. విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా జవాబిస్తూ పలు రకాల ఆర్థిక సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసురావడం ఆశావహ జిల్లాల అభివృద్ధి కార్యక్రమంలో ఒక ప్రధాన అంశం. ఎంపిక చేసిన ఆశావహ జిల్లాలో ప్రతి లక్షమందిలో ముద్ర రుణాలు పొందిన లబ్దిదారుల సంఖ్య, ప్రతి లక్ష మందిలో ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన కింద తెరిచిన ఖాతాలు, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన్, అటల్ పెన్షన్ యోజన పథకాల కింద నమోదైన లబ్దిదారుల సంఖ్యే ఆ జిల్లా అభివృద్ధికి ప్రామాణికంగా పరిగణించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కడప జిల్లాల్లో బ్యాంక్ శాఖలను కుదించడం వాస్తవం కాదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్-ఎల్‌బీసీ) కన్వీనర్ అందచేసిన వివరాల ప్రకారం 2017లో కడప జిల్లాలో వివిధ బ్యాంక్‌లకు చెందిన 378 శాఖలు ఉండగా 2019లో వాటి సంఖ్య 380కి పెరిగిందని చెప్పారు. అలాగే కడప జిల్లాలో 724 మంది బిజినెస్ కరస్పాడెంట్స్ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నారని కూడా ఆయన తెలిపారు.

# మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

అనంతరం మీడియాతో మాట్లాడుతూ విశాఖను కార్యనిర్వహణా రాజదానిగా ప్రకటించిన తరువాత మధురవాడ ప్రాంతంలో రిజిస్ట్రేషన్‌లు పెరిగాయని అలాగే గతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై జరిగిన దాడులపై నివేదిక కోరామని తెలిపారు. అవినితి రహిత పాలనకు పెద్ద పీట వేస్తున్న జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ఆన్ లైన్ విదానం ద్వారా రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నందున అవీనితికి అస్కారం ఉండదని మంత్రి అభిప్రాయపడ్డారు, నిధులు కొరత వలన సొంత భవనం నిర్మాణాం జాప్యం జరిగింది త్వరలోనే సొంత భవనం నిర్మిస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్లు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# గ్రామీణాభివృద్ధి పథకాలపై పర్యవేక్షణ

## నేడు రీజనల్ ఇంటరెక్టివ్ వర్క్ షాప్

విశాఖపట్నం: గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారి ఆధ్వర్యములో రీజనల్ ఇంటరెక్టివ్ వర్క్ షాపు తేది. 3 మరియు 4 మార్చి 2020న ఎనిమిది రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర స్థాయి అధికారులకు మరియు జాతీయ స్థాయి పర్యవేక్షకులకు అంబికా సీ గ్రీన్ హోటల్, విశాఖపట్టణములో వర్క్ షాపు నిర్వహించడమైనది. కమీషనర్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ వారి ఆదేశాల మేరకు పథక సంచాలకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, విశాఖపట్టణం ఈ వర్క్ షాపు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, చతీషగడ్, కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, ఒడిసా, తమిళనాడు రాష్ట్రాలలోని గ్రామీణాభివృద్ధి శాఖ, రాష్ట్ర స్థాయి అధికారులు, జాతీయ స్థాయి పర్యవేక్షకులు మరియు భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు 55 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. మనీష్ హవ్లువాలియా, అండర్ సెక్రెటరీ, గ్రామీణాభివృద్ధి శాఖ, భారత ప్రభుత్వము వారు ప్రారంభోపన్యాసము చేశారు.

బాల సుబ్రమణ్యము, అడిషనల్ కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి పథకాలపై పర్యవేక్షణ జరుగుచున్న విధానాన్ని గురించి వివరిస్తూ, కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ వలన ప్రభుత్వ పథకాలు అమలు మరింత మెరుగుగా జరుగునని తెలియజేశారు.

డా.ఎన్. శ్రీనివాసు, ఎకనమిక్ ఏడ్వైజర్, గ్రామీణాభివృద్ధి శాఖ, భారత ప్రభుత్వం జాతీయ స్థాయి మోనటరింగ్‌లోని కీలక అంశాలు గురించి వివరించారు.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలుపై పరిశీలన చేసిన 8 రాష్ట్రాలలో జాతీయ స్థాయి మోనటరింగ్ చేసిన జాతీయ స్థాయి మోనిటర్స్ వారి పరిశీలన తెలుసుకొన్న సక్సెస్ స్టోరీలు, పథకాల అమలులో మెరుగు పరుచుకొనవలసిన విధానాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.

### 31వార్డులో అంగనవాడీ కేంద్ర సందర్శించిన

## ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు



విశాఖ సిటీః విశాఖ ఉత్తర నియోజకవర్గం 31వార్డు రైల్వే న్యూ కోలని, రెల్లి వీధి అంగనవాడి కేంద్రాన్ని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు సందర్శించి పిల్లలకు పెట్టే భోజనం, పాలు, గుడ్లు ఎలా ఉన్నాయో పరిశీలించారు.

పిల్లలకు బిస్కెట్స్ పంపిణీ చేసి పిల్లలకు మంచి భోజనం పెట్టి బాగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ, ప్రభుత్వ అధికారులు, 32వ వార్డు మాజీ కార్పొరేటర్ బానాల శ్రీను, 31వ వార్డు అధ్యక్షుడు షేఖ్ జుబేర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, అక్బర్, నాగమణి, విశ్వనాథ రాజు, వాసు, రాణి తదిత రులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్, హైబ్రిడ్ వాహనాలపై గీతం వర్క్‌షాప్

సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మార్చి 12 నుంచి 14వ తేది వరకు ఎలక్ట్రికల్ అండ్ హైబ్రిడ్ వాహనాల తయారీ లో ఎదురౌవుతున్న సవాళ్ళు మరియు పరిశోధన అవకాశాలపై మూడు రోజుల వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్. సత్యనారాయణ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌నకు ఐఐటి ముంబయి ఇండస్ట్రియల్ డిజైన్ సెంటర్ డైరక్టర్ డాక్టర్ కె.మున్షి, ఐఐటి మద్రాస్ ఇంజనీరింగ్ డిజైన్ విభాగం ప్రొఫెసర్ సి.ఎస్.శంకర్‌రామ్ రిసోర్స్ పర్సన్‌లుగా హజరై దిశ నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. గీతంతో పాటు నగరంలోని ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన బిటెక్, ఎమ్‌టెక్ విద్యార్థులు, పరిశోధకులు, ఇంజనీరింగ్ అద్యాపకులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గోనావచ్చునని తెలిపారు. ఆశక్తి గల వారు ముందుగా తమ పేర్లును నమోదు చేయించు కోవాలన్నారు. మరింత సమాచారానికి వర్క్‌షాప్ కో-ఆర్డినేటర్‌ను (9492804934) సంప్రదించాల్సిందిగా సూచించారు.

## సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు



మధురవాడ : ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన సెల్ టవర్ నిర్మాణం చేపట్టవద్దని లక్ష్మి వాని పాలెం ప్రజలు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే మహా విశాఖ 4 వ వార్డ్ పరిధి పీఎం పాలెంలో ఉన్న లక్ష్మి వాని పాలెం గ్రామము సమీపంలో సెల్ టవర్లను నిర్మాణం చేపడుతున్నారు. విషయం తెలుసుకొన్న గ్రామస్థులు ఇటువంటి సెల్ టవర్లు గృహ నిర్మాణానాలు, భవనాలు కలిగిన జన నివాసాల మధ్య ఏర్పాటు చేయడం సరికాదని దీని వల్ల పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు రేడియేషన్ ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందని లక్ష్మి వాణి పాలెం ప్రజలంతా ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకొన్న పీఎం పాలెం పోలీసులు ఎస్సై శ్రీనివాస్ ఆందోళనకారులకు నచ్చజెప్పడంతో గ్రామ ప్రజలంతా కలిసి జీవీఎంసీ జోనల్ కార్యాలయం లో ఫిర్యాదు చేసి ఎలాగైనా ఈ సెల్ టవర్ నిర్మాణాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఆందోళనకారులలో లక్ష్మి వాణి పాలెం ప్రజలు పోతిన ప్రసాద్, వండ్రాసి శ్రీను, రామయ్య ఆర్కిడ్ భవన నివాసులు, షిరిడి సాయి నిలయం కృష్ణమూర్తి తదిత రులు పాల్గొన్నారు.

### ఎన్‌పీఆర్, ఎన్ఆర్‌సీ, సీఏఏకు వ్యతిరేకంగా

# ఎమ్మెల్యే వాసుపల్లి రిలే నిరాహార దీక్ష



విశాఖ సిటీః ఎన్‌పీఆర్, ఎన్ఆర్‌సీ, సీఏఏను వ్యతిరేకిస్తున్నామని ప్రకటించి స్థానిక జివిఎంసి కార్యాలయం ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. సోమవారం ఉదయం సాయంత్రం వరకు వాసుపల్లి గణేష్ కుమార్ నేతృత్వంలో ముస్లిమ్స్, క్రిస్టియన్స్, జైన్స్, సిక్కులు మతస్థులకు మద్దతుగా ఎన్‌పీఆర్, ఎన్ఆర్‌సీ, సీఏఏకు వ్యతిరేకంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రిలే నిరహారదీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దీక్షా శిబిరంలో నజీర్, పుచ్చా విజయ్ కుమార్, అన్ని మస్జిద్ ప్రెసిడెంట్స్ మున్నీర్, ఆలీబాయ్, కమిటీ సభ్యులు, ముస్లిమ్ పెద్దలు, గవర్నమెంట్ ఖాజా అబ్దుల్ రెహమాన్, చిన రెహ్మాన్, జాఫరుల్లాహ్, హనీఫ్, బాబ్జి, షఫ్యాన్, సంజీద బేగం, రెహంతుల్లాహ్, ఫైజర్ రెహమాన్, పాస్టర్స్ సురేష్ కుమార్, బిషప్, విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా నాయకులు, దక్షిణ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కమిటీ సభ్యులు, వార్డ్ ప్రెసిడెంట్స్ బాపు ఆనంద్, సత్యనారాయణ రెడ్డి, పరదేసి యాదవ్, రమణ, వాసు, రవి శంకర్, నరసింహచారి, దానేష్, రాము రెడ్డి, సూర్యనారాయణ, సత్యనారాయణ, దుర్గా రెడ్డి, నాగేంద్ర, చిన్ని కుమార్ కోడిగుడ్ల శ్రీధర్ మరియు సుమారుగా 500పైగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరపరా ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ 4 వ వార్డ్ పరిధి పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను బక్కన్నపాలెం 33/11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మత్తులు కారణంగా ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు సౌండ్ అండ్ సౌండ్ లే అవుట్, బాబా కాలేజీ రోడ్, సిద్దార్థ నగర్, సాయి బాబా గుడి ప్రాంతం, హౌసింగ్ బోర్డు కాలనీ, పీఎంపాలెం చివర బస్సు స్టాప్ ప్రాంతం, JNNURM కాలనీ, శంబువానిపాలెం తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏప్రిల్, సెప్టెంబర్ నెలల్లో ఇండ్ల గణన

## రాష్ట్ర గణాంక శాఖ డి.డి. సాయి శేఖర్




విశాఖపట్నం : ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్యలో 45 రోజుల పాటు ఇండ్ల జాబితా, ఇండ్ల గణన వివరాలు సేకరించాలని రాష్ట్ర గణాంక శాఖ ఉప సంచాలకులు సాయి శేఖర్ తెలిపారు.కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో సోమవారం 2021 జనాభా గణన సక్రమ నిర్వహణకు సంబంధించి ఇండ్ల జాబితా, ఇండ్ల గణన, జాతీయ జనాభా రిజిస్టర్ యొక్క నవీకరణ (NPR updation), సెన్సస్ 2021 తదితర అంశాలపై జిల్లా అధికారులకు, ఛార్జ్ ఆఫీసర్స్ కు రెండు రోజుల శిక్షణా తరగతులు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర గణాంక శాఖ ఉప డైరెక్టర్ శ్రీ సాయి శేఖర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులయందు జనాభా గణన, 2021కు అవలంభించాల్సిన పద్ధతులపై క్షుణ్ణంగా అవగాహన కలిగించుకోవాలి అన్నారు. ఈ సంవత్సరం జనగణన వివరాలు మొబైల్ యాప్ ద్వారా కూడా సేకరించవచ్చునని, అంశాల వారీగా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు.

ఈ సమావేశమునందు జివిఎంసి అదనపు కమీషనర్, శ్రీమతి తామీమ్ అన్సారియా, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.శ్రీదేవి, ఇతర జిల్లా అధికారులు, జోనల్ కమీషనర్లు జిల్లాలోని ఉప తహసిల్దార్లు హాజరైనారు.

# 'గిరి' పథకాలను పక్కాగా అమలు చేయాలి





విశాఖపట్నం : విశాఖపట్నం నగరంలో గిరిజన సంక్షేమ కమిటీ పలు ప్రాంతాల్లో మంగళవారం పర్యటించింది. సింహాచలంలోని లక్ష్మీనర సింహ స్వామి వారిని సందర్శించుకొన్న అనంతరం దేవ స్థానంనకు సంబంధించి సమస్యలపై కమిటీ సమీక్షించింది. దేవస్థానంలో ఉన్న సమస్యలను కార్యనిర్వా హణాధికారి ఎం.వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆంధ్రా యూనివర్శిటీ, పోర్టు, మారికవలసలో ఉన్న కాలేజీ మరియు స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్సీలను సందర్శించారు. ఈ సందర్భం గా అక్కడ ఉన్న పలు వివరాలను కమిటీ అడిగి తెలుసుకున్నారు. గిరిజనులకు సంబంధించిన రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్లను పక్కాగ అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షులు తెల్లం బాలరాజు, సభ్యులు చెట్టి ఫాల్గుణ, కె. బాగ్యలక్ష్మి, నాగులాపల్లి ధనలక్ష్మి, టి. వెంకట్రావు, టి. రత్నాభాయ్, పాడేరు ఐ.టి.డి.ఎ., ప్రాజెక్టు అధికారి డి.కె. బాలాజీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### ఆరోగ్యం మరియు సమృద్ధి అనే నినాదంతో

# బయోఫెస్ట్-2020

## మానవ జీవితంలో లైఫ్ సైన్సెస్ యొక్క ఆవశ్యకత .. బయోకేర్ ఉత్పత్తుల ప్రదర్శన




మద్దిలపాలెం : స్థానిక డా లంకపల్లి బుల్లయ్య పి జి కళాశాలలో లైఫ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్యం మరియు సమృద్ధి అనే నినాదంతో తే.02-03-2020దీ నుండి 11వ తేదీ వరకు పది రోజుల పాటు "బయోఫెస్ట్-2020"అను పేరిట కళాశాల విద్యార్థులకు ఈక్రింది అంశాలపై అవగాహన కల్పించారు.

బయోక్వెస్ట్- ఇటీవల కాలంలో లైఫ్ సైన్సెస్‌లో వచ్చిన ఆధునికత, బయోస్కిట్ - లైఫ్ సైన్సెస్‌లో వచ్చిన భావనలు, ఆలోచనలు, బయోకేర్ - పర్యావరణ హిత ఉత్పత్తులు, ఆరోగ్య సూచనలు, బయోఫిట్- మెడికల్ ఫిట్నెస్‌పై అవగాహన, బయోఫోరమ్- కరోనా వైరస్‌పై ఒకరోజు సదస్సు మొదలైన విషయాలపై అవగాహన కల్పిస్తారు. ఇందులో భాగంగా రెండో రోజు (03-03-2020దీన) ఉచిత ఆరోగ్య పరీక్షలు మరియు బయోఉత్పత్తుల ప్రదర్శన యొక్క ప్రారంభోత్సవం కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డా. జి మధుకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ జీవితంలో లైఫ్ సైన్సెస్ యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆరోగ్య పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతున్న కరోనా వైరస్ పై అవగాహన కలిగి ఉండాలి అని చెప్పారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. జి ఎస్ కె చక్రవర్తి అధ్యక్షత వహించిన ఈ సభలో బయోటెక్నాలజీ విభాగం పూర్వ విద్యార్థిని మరియు శిరి న్యూట్రీషన్స్ డైరెక్టర్ ఎ. శిరీష ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ న్యూట్రీషన్ మరియు డైట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు.

అనంతరం విద్యార్థులు రూపకల్పనలో ఆవిష్కరించబడిన బయోకేర్ ఉత్పత్తులు, బయోప్లాస్టిక్, పుట్టగొడుగుల పెంపకం, ఆర్గానిక్ సోప్స్, మెహందీడెకరేషన్,పనికిరాని పువ్వు లతో అగరుబత్తులు, ఆక్వాపోరిక్ యూనిట్స్ మొదలైన వాటిని ప్రదర్శించారు.

ఆరోగ్య పరీక్షలలో బిఎంఐ, బ్లడ్ ప్రెజర్, సీబీసీ, గ్లూకోజ్ పరీక్ష, బ్లడ్ గ్రూపు తెలిపే పరీక్షలను నిర్వహించి అరోగ్యంపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగం అధిపతి డా. షర్మిల బేగం, బయోకెమిస్ట్రీ విభాగం అధిపతి డా. జి.వి. శకుంతల, మైక్రో బయాలజీ విభాగం అధిపతి డా. కె సూరిబాబు, యూజి కోర్సెస్ డీన్ రియాజ్ మహమ్మద్, రిసెర్చ్ డైరెక్టర్ డా. కె వి ఎస్ పట్నాయక్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఆర్ వి హెచ్ శ్రీకాంత్, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఓటిఆర్/19-20/201**

1. ఎన్‌డి(వి) వద్ద వైయు డిపార్టుమెంటు కొరకు 1200 కిలోవాట్ల మొబైల్ ట్రెయిలర్ మౌంటెడ్ బ్యాటరీ ఛార్జర్ కమ్ రిక్టిఫైయర్‌కు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లు ఆర్‌సి కోసం ఒక సారి మరమ్మతుల కోసం ఆహ్వానించబడ్డాయి.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 55,200/-** లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ప్రి-బిడ్డు సమావేశం: ఎమ్‌డిఎస్ విభాగము వద్ద **10 మార్చి 2020/1030** గం.లకు **వైయు విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **21 మార్చి 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0261/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఓటిఆర్/19-20/201**

1. ఎన్‌డి(వి) వద్ద వేకార్స్ విభాగం కొరకు స్టాండర్డ్ టెస్ట్ ఎక్విప్‌మెంట్స్ యొక్క ఆన్-సైట్ కాలిబ్రేషన్ కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్ సీల్డ్ టెండరు ఆహ్వానించబడ్డాయి.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,57,900/-** లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **21 మార్చి 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0260/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను

## సంపాదకీయం

### శాంతి ఒప్పందంతో కొత్త శకం

అమెరికాపై, ఆ దేశ మిత్ర రాజ్యాలపైన దాడులు చేయబోమని తాలిబన్ హామీ ఇచ్చింది. కనుక, భారత్‌కు ఇబ్బంది ఉండకపోవచ్చు. శాంతి ఒప్పందంతో కొత్త అధ్యాయం మొదలవుతుంది. భిన్నశక్తుల మధ్య కొత్త సంబంధాలు నెలకొంటాయి. అందువల్ల పాత పద్ధతిలోనే అలోచించి ఆందోళనపడకూడదు. తాలిబన్లు కూడా చేతికి అధికారం వచ్చిన తరువాత కొంత బాధ్యతాయుతంగా వ్యవహరించక తప్పదు. ఏదిఏమైనా భారత్ అప్రమత్తంగా ఉంటూ చైనా, పాకిస్థాన్‌తోపాటు కశ్మీర్‌లోని విదేశీ ప్రేరేపిత శక్తుల కార్యకలాపాలను గమనిస్తూ ఉండడం తప్పనిసరి. అమెరికా, తాలిబన్ల మధ్య ఒప్పందం కుదరడంతో సంక్షుభిత ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి నెలకొంటుందనే ఆశాభావం వ్యక్తమవుతున్నది. 2001లో అమెరికా యుద్ధంలోకి దిగిననాటి నుంచి ఇప్పటివరకు 3,500 మంది అమెరికా సైనికులు మరణించారు. రెండు లక్షల కోట్ల డాలర్ల వ్యయం అయిందని అంచనా. తాలిబన్లతో పాటు సాధారణ పౌరులు అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ప్రకృతి, సామాజిక విధ్వంసాలు అంచనాకు అతీతమైనవి. తాలిబన్లు ఇంకా బలంగా ఉండటం, రష్యా, చైనా, ఇరాన్ పరోక్షంగా వారికి తోడ్పడుతుండటం వల్ల అమెరికా ఏదో ఒక స్థాయిలో ఒప్పందం కుదుర్చుకొని యుద్ధాన్ని విరమించుకోవాలనే నిర్ణయానికి వచ్చింది. తాలిబన్లపై ఇతరశక్తుల ప్రభావాన్ని తగ్గించడంతో పాటు కీలకమైన ఈ ప్రాంతంలో తమ పట్టును బలోపేతం చేసుకోవాలని అమెరికా కొత్త వ్యూహాన్ని ఎంచుకొని ఉంటుంది. ఆఫ్ఘనిస్థాన్‌లో పద్నాలుగు వేల మంది అమెరికా సైనికులు ఉన్నారు. ఒప్పందం సజావుగా అమలైతే పద్నాలుగు నెలల్లో దశల వారిగా తన సైన్యాన్ని అమెరికా ఉపసంహరించుకుంటుంది. అమెరికా మొత్తం ఆఫ్ఘనిస్థాన్‌ను తాలిబన్ల చేతిలో పెడుతున్నట్టు కనిపిస్తున్నప్పటికీ అమెరికా తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వబోమని, అమెరికాపైన, ఆ దేశ మిత్రరాజ్యాలపై దాడులు సాగించబోమని తాలిబన్లు హామీ ఇచ్చారు. అంటే ఆయాదేశాలు చేపట్టే ప్రాజెక్టులకు, ఇతర కార్యకలాపాలకు భద్రత లభిస్తుంది. ఆఫ్ఘనిస్థాన్‌లోని ఇతరపక్షాలతో చర్చలు జరపడానికి కూడా తాలిబన్లు అంగీకరించారు. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాన్ని గుర్తించబోమంటూ తాలిబన్లు ఇంతకాలం అధికారిక చర్చలకు కూడా అంగీకరించలేదు. ఇప్పుడు చర్చలకు అంగీకరించారంటే, భవిష్యత్తులో అధికారం పంచుకోవడానికి కూడా సిద్ధపడవచ్చు. ఆఫ్ఘనిస్థాన్‌లో అమెరికా సేనలు ప్రవేశించి దాదాపు రెండు దశాబ్దాలు కావస్తున్నది. సోవియెట్ ఆక్రమణను కూడా పరిగణనలోకి తీసుకుంటే 1979 నుంచే ఆఫ్ఘనిస్థాన్ సంక్షోభం మొదలైంది. ఈ విధంగా నాలుగు దశాబ్దాలుగా ఆఫ్ఘన్ సమాజం అనేక సంక్షోభాలను చవి చూసింది. ఇప్పటికైనా శాంతి నెలకొంటుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాలిబన్ ఖైదీలను విడుదల చేయబోమని ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇది చర్చల్లో తమ పట్టు కాపాడుకోవడానికే తప్ప నిజంగా ఒప్పందంలోని అంశాలను ఉల్లంఘించడానికి కాదు. అమెరికా సైన్యం ఉండటం వల్లనే ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం నిలబడ్డది. అందువల్ల భవిష్యత్తులో తాలిబన్లతో ఏదో స్థాయిలో ఒప్పందం కుదుర్చుకోవడానికే ఆఫ్ఘన్ ప్రభుత్వం మొగ్గు చూపుతుంది. అమెరికా మధ్యవర్తిత్వ పాత్ర నిర్వహించవచ్చు. ఎక్కడైనా యుద్ధం ముగిసి శాంతి నెలకొంటే సంతోషించవలసిందే. కానీ తాలిబన్లు కరడుగట్టిన ఉగ్రవాదులు. అమెరికా దళాలు ఉన్నప్పుడే దాదాపు గ్రామీణ ప్రాంతాన్నంతా శాసిస్తున్నారు. నగరాలను స్వాధీనం చేసుకుంటూ అమెరికా వైమానిక దాడుల వల్ల వెనక్కు తగ్గుతున్నారు. అమెరికాతో చర్చలు సాగుతున్నప్పుడు కూడా దాడులను నిలిపివేయలేదు. మానవహక్కులను ఏ మాత్రం గౌరవించని ఈ సంస్థ స్త్రీల పట్ల మత నిబంధనలను కఠినంగా అమలు చేయవచ్చు. తమ స్వేచ్ఛను హరించే శాంతి మాకు వద్దని కూడా కొందరు మహిళలు అంటున్నారు. అమెరికా సైన్యం ఉపసంహరణ తరువాత ఈ సంస్థ ఎంత పేట్రేగిపోతుందోననే భయం వ్యక్తమవుతున్నది. అందువల్ల అంతర్జాతీయ సమాజం అక్కడి భిన్న తెగలకు అధికారంలో భాగస్వామ్యం లభించే విధంగా చూడాలి. ఆఫ్ఘనిస్థాన్ సమాజంలోని భిన్నవర్గాలు తమ అస్తిత్వం కోసం చేసే పోరాటాలకు మద్దతు ఇవ్వాలి.మన దేశానికి ఆఫ్ఘనిస్థాన్ ఒప్పందం కొంత ఆందోళనకరమైన అంశమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మన దేశం ఇప్పటివరకు ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వంతోనే సంబంధాలు పెట్టుకున్నది. అక్కడి పునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొంటున్నది. తాలిబన్లతో ఇప్పటివరకు చేదు అనుభవాలే తప్ప సత్సంబంధాలు లేవు. అందువల్ల రాబోయే పరిణామాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎన్ని సందేహాలున్నా ఆఫ్ఘనిస్థాన్ ఒప్పందం పట్ల భారత్ అనుకూలంగా స్పందించింది.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ

# ప్రభుత్వ పథకాలు అందుతాయి

### – మంచినీటి పైపు లైనులకు శంఖుస్థాపన – శాసన సభ్యుడు ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం : అర్హత కలిగిన ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యుడు ధర్మాన ప్రసాదరావు తెలిపారు. మంగళవారం స్థానిక మహలక్ష్మినగర్ కాలనీలో 6లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మంచినీటి కళాయి పైపులైన్ల పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మినగర్ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని 6 లక్షల రూపాయలతో పైపు లైను నిర్మాణం చేపడుతున్నామన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని 15 రోజులలో పనులు పూర్తిచేసి ప్రారంభిస్తామని శాసన సభ్యులు తెలిపారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని, ఇంటి వద్దకే పెన్షను, ఇంటింటికి రేషను పంపిణీ, పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం బోధన అందులో భాగమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఉగాది రోజున ఇండ్ల స్థల పట్టాల పంపిణీ, ఇంటి స్థలం కేటాయింపు కార్యక్రమం ప్రభుత్వం చేపడుతున్నదని తెలిపారు.

ఎవరికైనా ఇంటి స్థలం రాకపోతే ఆందోళన చెందన వసరం లేదని, అర్హులైనవారికి ఇంటిస్థలం మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లు అంధవరపు వరం, ఎం.వి.పద్మావతి, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు గొండు కృష్ణమూర్తి., నగర పాలక సంస్థ ఇన్‌ఛార్జ్ ఇంజనీరు రమణ మూర్తి, మెంటాడ స్వరూప్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నర్సీపట్నం : అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) 21వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నర్సీపట్నం ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ మాట్లాడుతూ ఏఐవైఎఫ్ 21 రాష్ట్ర మహాసభలు కాకినాడ వేదికగా ఈ నెల 5, 6, 7, తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలో రాష్ట్ర వ్యాప్తంగా యువజన సమాఖ్య ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందినటువంటి మేధావి వర్గం హాజరై వివిధ అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా నైపుణ్యం విద్య వైద్యం ఉపాధి అలాగే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ చట్టాన్ని చేయాలని నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేసే దిశగా ఉద్యోగాల భర్తీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై మా దేహాన్ని అయినా ముక్కలు కానిస్తాం కానీ దేశాన్ని ముక్కలు కానివ్వం ప్రతి భూని, విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలు పైన అలానే దేశ ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ మతం పేరుతో ఎన్ఆర్‌సి, ఎన్ఆర్‌పి, సిఎఎకు వ్యతిరేకంగా పోరాటం కార్యాచరణ రూపొందించి దిశగా వేదిక కాబోతుందన్నారు. కాబట్టి ఈ మహాసభలు యువతీ యువకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కె.దొరబాబు, పి.భార్గవ్, చంటి, రాము, భాను నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం : దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం నర్సీపట్నం కెవిఆర్ ఫంక్షన్ హాలులో నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు ఎమ్మెల్యే గణేష్ హాజరై మాట్లాడారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం చెప్పినట్లు యువత భవిష్యత్‌పై బంగారు కలలు కని వాటిని సాకారం చేసుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కాలం చాలా విలువైందని, ప్రతీ క్షణాన్ని మీ అభివృద్ధి కోసమే వినియోగించాలన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద విద్యార్థుల కోసం అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కోన సతీష్, డైరెక్టర్ ఆర్‌వై.నాయుడు, ప్రిన్సిపాల్ రమేష్, ఏపిటిపిఎస్ఇఎ జిల్లా సెక్రటరీ జి.సూర్యప్రకాష్, మాజీ కౌన్సిలర్ తమరాన అప్పలనాయుడు, నాయకులు పైల సునీల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కవి సమయం

### దుష్టులకు దూరంగా వుండవలెను

దుష్టులతో స్నేహం చేస్తే మనకూ అదే విధమైన పేరు వస్తుంది. మీరు మంచివారయినా మీ సావాసగాళ్ళు చెడ్డవారైతే మిమ్మల్ని కూడా చెడ్డవారిగానే ఈ లోకం పరిగణిస్తుంది. తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు తాగుతున్నాడనే అంటారు. అంటే దుష్టుల ఛాయకు అంత చెడ్డపేరు వుందన్నమాట. చెడ్డవారితో స్నేహం మొదలు బాగానే వుంటుంది. కానీ చివరకు వ్యసనాలను, అనేకమైన ఇతర దుర్గుణాలనూ నేర్పిస్తుంది. కాబట్టి చెడ్డవారికి దూరంగా వుండటం మంచిది. ఈ విషయాన్ని ఓ వేమన పద్యం ద్వారా విందాం.

'కానివానితోడు గలసి మెలుగుచున్న<br>
గానివానివలెనె కాంతురవని<br>
తాడిక్రిందుబాలు త్రాగిన చందమౌ<br>
విశ్వదాభిరామ వినురవేమ'

... రచయిత<br>
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : ఫాల్గుణ; తిథి : నవమి ఉ.8.48; మృగశిర ఉ.6.48; ప.వ.3.15ల 4.52.

బుధవారం 04-03-2020

**మేషం :** ఏ విషయంలోను ఒంటెద్దు పోగడ మంచిది కాదు. మీ శ్రీమతి మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. బేకరి, పండ్ల, స్వీట్ వ్యాపారాలు జోరుగా సాగుతాయి. గృహోపకరణాలు, వాహనం అమర్చుకుంటారు. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

**వృషభం :** ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. హోటల్, క్యాటరింగ్ పనివారలకు సదవ కాశాలు లభిస్తాయి. ఒక వేడుకను ఘనంగా నిర్వహించటానికి యత్నాలు మొదలెడతారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందుతారు.

**మిథునం :** ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. నూతన ప్రదేశాలు సందర్శ నలు అనూకిలిస్తాయి. వృత్తుల వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి.

**కర్కాటకం:** బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటారు. గతంలో పోల్చుకుంటే ప్రస్తుత ఆర్థికస్థితి కొంత మెరుగనిపిస్తుంది. వైద్య రంగాల వారికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు.

**సింహం:** స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. సంఘంలో మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కా రానికి బాగా శ్రమిస్తారు. అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బంది లెదుర్కొం టారు. ఇసుక, క్వారీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వాధికారుల నుంచి వేధింపుల తప్పవు.

**కన్య:** రాజకీయ నాయకులు సభ, సమావేశాల్లో పాల్గొంటారు. మనోధైర్యంతో యత్నాలు సాగించాల్సి ఉంటుంది. ఏజెంట్లు, బ్రోకర్లు, వృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అనుకూలిస్తాయి.

**తుల:** ఒక స్థిరాస్తి విక్రయించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ధనవ్యయం అధికంగా ఉంటుంది. మార్కెట్ రంగాల వారు టార్కెట్లను సునాయాసంగా పూర్తి చేస్తారు. క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. మీ భావాలు, ఆలోచనలకు మంచి స్ఫూర్తి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లకు చికాకులు అధికమవు తాయి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు.

**వృశ్చికం:** ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒత్తిడి అధికం. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రింటింగ్ రంగాల వారికి మందకొడిగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి సలహా మీకెంతగానో నచ్చుతుంది. పత్రిక, వార్తా సంస్థలలోని వారి ఏమరుపాటుతనం వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు.

**ధనుస్సు:** ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. స్త్రీలకు షాపింగ్‌లోను, పనివారల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. నిరుద్యోగులు వచ్చిన తాత్కాలిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం శ్రేయస్కరం. వ్యాపా రాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు.

**మకరం:** ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు. బంధు వులతో చిన్న చిన్న కలహాలు జరిగే ఆస్కారం ఉంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. ప్రముఖుల పరిచయాలు, పాత మిత్రుల కలయిక మీ ఉన్నతికి దోహదపడతాయి. ఆదాయానికి సరిపడని ఖర్చు కానవస్తుంది.

**కుంభం:** దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళుకువ అవసరం. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఇంజనీరింగ్, మెడికల్, కంప్యూటర్, శాస్త్ర రంగాల వారికి పురోభివృద్ధి. ముఖ్యమైన పర్యటనలలో అవాంతారాలు ఎదురైనా జయం పొందుతారు. సమయాన్ని వృధా చేసే కొలది నష్టాలను ఎదుర్కొంటారు.

**మీనం:** వ్యాపారాల్లో నష్టాలు, ఆటంకాలు క్రమేణా అధికమిస్తారు. స్త్రీలపై సన్నిహితులు, చుట్టుపక్కల వారి ప్రభావం అధికంగా ఉంటుంది. వాహనం నిదానంగా నడపటం క్షేమదాయకం.

# సాంకేతికతతో సత్వర సేవలు సాధ్యం

### ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు




ఆంధ్రవిశ్వవిద్యాలయం : సాంకేతిక ప్రగతి ఫలితంగా సత్వర సేవలు అందించడం సాధ్యపడుతోందని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ అప్లికేషన్స్‌లో స్వల్పకాలిక కోర్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సాంకేతికతను లాభదాయకంగా మార్చు కోవడం అవసరమన్నారు. తద్వారా సత్వర, సమర్థ సేవలు అందించడం సాధ్యపడు తోందన్నారు. నేటి సమాజంలో కేవలం సెల్‌ఫోన్ సహాయంతో పూర్తిస్థా యిలో సేవలు పొందడం వీలవుతోందన్నారు. అధ్యాపకులు వర్తమాన సాంకేతికతపై అవగాహన పొందాలని, ఇక్కడ నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత శరవేగంగా మార్పులకు లోనవుతోందని దీనిని అందిపుచ్చుకోవడం ఎంతో అవసరమన్నారు. అధ్యాపకులు నిరంతరం అధ్యయనం చేయడం అవసమని సూచించారు.

కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ కాలానుగుణంగా అధ్యాపకులు అవసరమైన శిక్షణ అందించే దిశగా పనిచేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో సహాయ సంచాల కులు ఆచార్య ఎన్.ఏడ.ఇ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# దిశ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన హోంమంత్రి



కృష్ణా : మహిళల భద్రతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత అన్నారు. మచిలీపట్నంలో దిశ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం మంత్రి సుచరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో విధుల్లో ఉన్న మహిళా పోలీసులు దిశ చట్టం గురించి, మహిళల రక్షణ గురించి ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పేర్నాని, కొడాలి నాని, మహిళా చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు, రక్షణనిధి, వల్లభనేని వంశీ, కైలే అనిల్‌కుమార్, నాగేశ్వరరావు, సింహాద్రి రమేష్ పాల్గొన్నారు.

# ఫ్యాకల్టీ చైర్మన్‌గా ఆచార్య విశ్వనాథం

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఫ్యాకల్టీ చైర్మన్‌గా ఆచార్య పి.విశ్వనాథం నియమితులయ్యారు. మంగళవారం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి ఉత్తర్వులు స్వీకరించారు. ఆచార్య విశ్వనాథం ప్రస్తుతం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సంచాలకులుగా సేవలు అందిస్తున్నారు. గతంలో ఆచార్య విశ్వనాథం ఆర్ట్స్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్‌గా, చీఫ్ వార్డెన్‌గా, ఏయూ సహకారం సంఘం డైరెక్టర్‌గా, ఫ్యాకల్టీ క్లబ్ అద్యక్షునిగా సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆచార్య విశ్వనాథంను ఆచార్యులు అభినందించారు.

## క్యాస్ట్ సర్టిఫికేట్ పోయినది

నేను ఈ దిగువ అడ్రస్‌లో నివసిస్తూయున్నాను. నేను, తేది 28-02-2020న ఉదయం పెదవాల్తేర్ ఇందిరానగర్ కాలనీ నుండి పెదజాలారిపేటకు నా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ యుండగా, నా వాహనానికి తగిలించిన సర్టిఫికెట్ ప్లాస్టిక్ బ్యాగు పడిపోయినది. అందులో నాకు సంబంధించిన ఎమ్మార్వో విశాఖపట్నం వారు జారీ చేసిన ST-Caste Belongs to 'KOLA' Certificate పోయినది.

కావున ఎవరైనా నా Caste Certificate (ST-Kola Caste) దొరికినట్లయితే తప్పకుండా ఈ అడ్రస్‌కు అందజేయవలసినదిగా కోరుతున్నాను.

Gotiya Satish Kumar,
S/o.(late) Manoj Kumar,
D.No.1-1-176/1,
Indhira Nagar,
Pedawaltair,
Visakhapatnam-530017
Cell: 9182717500



**IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**A.S. 277/2017**

**Between :**
**Sadhanala Venkata Ramana Rao** ... Appellant
**And**
**Sadhanala Venkata Jagannadha Rao & 6 others** ... Respondents

**APPEAL NOTICE**

To,
**Respondent No.6 :**
**Smt. Anumolu Aruna,** W/o. Sekhar,
R/at. D.No. 49-23-18/1, Lalitha Nagar, Visakhapatnam.
**Respondent No.7 :**
**Smt. Thadi Rekha,** W/o.Sekhar,
R/at. D.No. 49-23-18/1, Lalitha Nagar, Visakhapatnam.

Notice is hereby given that the above named appellant filed the above appeal against the decree and judgement of the learned Hon'ble Court of I Addl. Senior Civil Judge, Visakhapatnam, Dated 15-10-2015 made in O.S. 981 of 2004 and the same and the matter stands posted to **17-03-2020** for your appearance. The above mentioned respondents are therefore hereby directed to appear before the Hon'ble VII Addl. District Judge Court, at Visakhapatnam either in person or through duly instructed Advocate on **17-03-2020 at 10:30 A.M** to answer all material questions failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**

**M.V.S. RAMA RAO**
**Advocate**
**Visakhapatnam.**
**Cell : 9848651828**


## నేడు లూర్ధుమాత యాత్ర మహోత్సవం - ముస్తాబైన చర్చి



యానాం : స్థానిక రోమన్ కేథలిక్ చర్చి ఆవరణలోని బుధవారం లూర్ధుమాత యాత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించను న్నారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని గతనెల 24వ తేదీ సోమవారం నుంచి 9 రోజులపాటు నవ దిన ప్రార్ధనా కార్యక్రమాలు ని ర్వహించడం జరిగింది. అనాతికాలంనుంచి సర్వమత సౌభ్రాత ృత్వానికి ప్రతీకగా ఈ వేడుక నిలుస్తుంది. ఈ ఆలయం మరో ప్రత్యేకత ఎ సంతరించుకుంది. క్రైస్తవులే కాకుండా యానాం పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు కులమతాలకు అతీతంగా వచ్చి ప్రార్థనలు చేసి కొవ్వొత్తులను వెలిగించడం అనవాయితీగా వస్తుంది. గత తొమ్మిది రోజులుగా సాయంత్రం 6 గంటల నుంచి ఒక ప్రత్యేక అంశంపై పలు ఎఎ చర్చ్ ఫాదర్లు ప్రసంగించారు. అలాగే ప్రతి సంవత్సరం మార్చి మొదటి బుధవారం రోజున లూర్ధుమాత యాత్ర మహోత్సవం ని ర్వహించుకోవడం అనవాయితీగా వస్తుంది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఎంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నటు చర్చ్ ఫాదర్ లూకోస్ కాలిక్కట్ తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి విశాఖ అగ్రపీఠాధిపతి ఫాదర్ ఎస్.శా రిబాబుచ వర్గీస్ చారపత్ ఇతర గురువులచే సమిష్టి దివ్య పూజాబలి నిర్వహించనున్నారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహ సంపై లూరుమాతను ప్రతిష్టించి ప్రార్ధనలు చేశారు. అలాగే రాత్రి 7.30కు లూర్ధుమాత తేరుతో పురప్రదక్షణ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు, ప్రార్థనలుచేయనున్నారు. ఇందుకు సం బంధించిన అన్ని ఏర్పాటును పూర్తి చేస్తున్నారు.పురప్రదక్షణ అనంతరం బాణాసంచా కాల్పులు నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు మదునూరి వరహాలరాజు పర్వదిన కార్యక్రమానికి ప్రేమ విందు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే శేరు సూర్యనారాయణ జ్ఞాప కారం వారి కుమారుడు శేరు మురళీ దేవాలయ ముఖద్వార అలంకరణను చేపట్టారు. బడుగు రాయప్ప, పౌలీనమ్మల జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు తేరు అలంకరణ కార్యక్రమాన్ని, మట్టా అమ్మిరాజు సతీమణి భైరవకాంతం జ్ఞాపకార్ధం సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటుచేస్తు న్నారు. లూరుమాత మహోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన దాతలకు అర్సేచర్చ్ తరపున అభినందనలు తెలిపారు. దీనికి సంబంధించి చర్చ్ నిర్వహకులు అన్ని ఏర్పాటును సిద్ధం చేస్తున్నారు.

## సింహవాహనంపై ఊరేగిన యానాం వెంకన్న

యానాం : యానాంలో భూసమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణో త్సవాల్లో భాగంగా మంగ ళవారం ఉపాధ్యాయ సంఘసభ్యులు ఉత్సవదారులుగా ఉన్న సింహవాహనంపై స్వామివారు ఊరేగారు. ముందుగా అలయంలో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాల నిర్వహణ అనంతరం అలంకరించిన సింహ వాహనంపై స్వామివారిని ఊరేగించారు. ఈ సందర్భంగా ఉత్సవదారులు గరగ నృత్యాలు తదితర సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ ప్రభుత్వ బాలుగ పాఠశాల అవరణలో స్వామివారి భోజన కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా పోలమాంబ పండుగ



పరవాడ : పరవాడ మండలము ఈదులపాక బోనంగి గ్రామంలో శ్రీ పోల మాంబ అమ్మవారి పండగ మహోత్సవం మంగళవారము అంగరంగ వైభవంగా జరిగింది. వేకువజామునుండే భక్తులు అందరూ అమ్మవారిని దర్శించు కుని మొక్కులు తీర్చుకున్నారు. సందర్భంగా అమ్మవారిని ఈ బోనంగి మాజీ వైస్ ప్రెసిడెంట్ బుగిడిరామ గోవిందరావు, ఈ బోనంగి పంచాయితీ వైయస్ ఆర్సిపి సీనియర్ నాయకులు బొద్దపు చిన్నారావు, మంత్రి నాయుడు, చందక కృష్ణ, మంత్రి గారిప్రసాద్, ఎండి రాజు తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరము సాయంత్రము పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజ లను ఎంతగానో అకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో గొల్లవిల్లి గంగరాజు, చిట్టూరి రాజబాబు, బొండా శ్రీనివాస్, ఆర్.వి నారాయణ, బి.ప్రభాకర్, ఎం.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**విజయవాడ ఏన్‌హెచ్ 5 హైవే మంగళగిరి దారిలో ఉన్న తెలుగు దేశం రాష్ట్ర పార్టీ కార్యాలయం నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని మరియు టిడిపి జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని కలిసి అర్బన్ జిల్లా అధ్యక్ష పగ్గాలు వాసుపల్లి గణేష్ కుమార్‌కి ఇవ్వడం వలన వైసిపి పార్టీ వారు చేస్తున్న పరిపాలన లోపాలను, ప్రజ లకు దీక్షలు ద్వారా, ర్యాలీలు ద్వారా, మీడియాల ద్వారా, పత్రికా ప్రకటనల ద్వారా వైసీపీ పార్టీని ఉతికి ఎండ వేయడం, రోజూ అతని దినచర్యలో భాగంగా చేస్తూ ఉన్నారు. దీని మీద అధ్యక్ష కార్యదర్శులు స్పందిస్తూ విశాఖ అర్బన్ జిల్లా పార్టీ వారు కార్య క్రమములు చేయడంలో దిట్ట అని కొనియాడారు. గత నెల 27న విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన సంఘటనపై వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులుకు మెమోరాండం అందజేయడం జరిగిందని విల్లూరి చక్రవర్తి దంపతులు పేర్కొన్నారు.**

# బాలయోగి చేసిన సేవలు మరువలేనివి



కాట్రేనికోన : మాజీ లోక్ సభ స్పీకర్ దివంగత జి.ఎమ్.సి బాలయోగి 18 వ వర్ధంతి కార్యక్రమం కాట్రేని కోన గేట్ సెంటర్ లో ఘనంగా జరిగింది. గేటు సెంటర్ లో ఉన్న జి.ఎమ్.సి బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, మాజీ జెడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మండల నాయ కులు మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో జి. ఎమ్ సి బాలయోగి చేసిన మేలు మరియు ఆయన చేసిన అభివృద్ధి మరువలేనివని అన్నారు.

# పరవాడ పైడిమాంబ పండుగ గోడపత్రిక ఆవిష్కరణ



పరవాడ : మండలకేంద్రమైన పరవాడలో గల పైడిమాంబ పండగకు గల గోడపత్రికను మంగళవారము అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీసర్పంచ్ చుక్క రాము నాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు పైల శ్రీనువాసురావు హజరై వీళ్ళు చేతులు మీదగా అవిష్కరించారు.అనంతరము అతిథిలు మాట్లాడుతూ ఈనెల 8,9,10 తేదిల్లో పరవాడ పైడిమాంబ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పైల పోతినాయుడు పెద్దింటి,పైలరామ చంద్రరావు, రెడ్డిశ్రీనువాసురావు, పైల టివి అప్పారావు, పోతలఅప్పలనాయుడు, పైల అప్పల నాయుడు, పరవాడ జగదీశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న పలువురు ప్రముఖులు





సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని మంగళ వారం షెడ్యూల్ ట్రైబ్ వెల్ఫేర్ కమిటీ సబ్యులు మరియు వైసీపీ నాయకులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితర ప్రముఖులు దర్శించుకున్నారు.

సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ ఈఓ ఎం వేంకటేశ్వర రావు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలకగా అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమ గోత్ర నావ లతో ప్రత్యేక పూజలు చేయించారు.

దర్శనాంతరం వేద పండి తులు ఆశీర్వచనం పలికారు. అలయ కార్య నిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధప్రసాదలు అందజేశారు.

# అధికారులు, వాలంటీర్లు ఎంపిక చేసిన వారందరికి ఇల్లు స్థలాలు ఇవ్వాలి



అచ్యుతాపురం : ఇల్లు స్థలాలు కోసం అధికారులు, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ఎంపిక చేసి ప్రభుత్వం ఆమోదించిన 804 మందికి ఇల్లు స్థలాలు ఇవ్వాలని వైసిపి నాయకులు చోడిపల్లి అప్పారావు, చేపల శ్రీరాములు కోరారు . మంగళవారం పేదలకు ఇల్లు స్థలాలు కోసం పూడిమడక సచివాలయం లో వారు తహశీల్దార్ నారయణరావుకు వినతిపత్రం అందేజేశారు. ప్రభుత్వం ఆమోదించిన 804 మందిలో కొంతమంది పేర్లను రాజకీయ దురుద్దేశం తో అన్యాయంగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాళ్లకు అన్యాయం జరగకుండ 804 మందికి ఇల్లు స్థలాలు ఇవ్వాలని వినతిపత్రంలో పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేరుగు అప్పలనాయుడు, ఆనందరావు , ముత్యాలరావు తదితరులు ఉన్నారు.

## అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో మేధో సంపత్తి హక్కులపై జాతీయ సదస్సు

భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో మేధో సంపత్తి హక్కుల పై జాతీయ సదస్సు ను సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ జాయింట్ డైరెక్టర్ టీహెచ్ బైట్ జ్యోతిని వెలిగించి సదస్సును ప్రారం భించారు. జాతీయ సదస్సును జాతీయ పరిశోధనాభివృద్ధి సంస్థ మరియు సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలాభివృద్ధి సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నామని అవంతీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎన్‌వి.గణేష్ తెలియజేశారు. దీనిలో ఎన్ఆర్ డిసి సైంటిస్టులు డాక్టర్ సి.భవ్యా మిననో మరియు రశ్మితలు ముఖ్య వక్తలుగా పాల్గొని మేధో సంపత్తి విలువలు పై మరియు పేటెంట్ హక్కులు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ ఆసిటెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్ శ్రవా ణ్ కుమా ర్, సెక్రటరీ ఎం ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## భాజపా కార్యాలయంలో నగర కార్యనిర్వాహక సమావేశం



విశాఖపట్నం : విశాఖపట్నం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర అధ్యక్షతన నగర భాజపా కార్యాలయంలో నగర కార్యనిర్వాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మేడపాటి రవీంద్ర మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో ఉన్నవార్డుల విభజన లో కొత్తగా ఏర్పడిన 98 డివిజన్ యొక్కల వార్డు స్వరూపం, పార్టీ స్థానిక ఎన్నికలు నిర్వహించ లేనిచోట కన్వీ నర్ నియామకాలు చేయాలని స్థానిక సంస్థ ఎన్నికల కొరకు చర్చించడం జరిగింది. మాజీ శాసన సభ పక్షనేత విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర కార్యదర్శి కాశీరాజు, జిల్లా మాజీ అధ్యక్షులు పి వి నారాయణరావు మరియు ఇతర కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎస్ఆర్ హెచ్ఎం సిబ్బంది అందోళన

**- విధులు బహిష్కరణ - రోగులకు ఇబ్బందులు**

యానాం : యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో విదులు నిర్వహిస్తున్న ఎఎమ్ సిబ్బంది ఎ ఆందోళన ఉధృతం చేశారు. రెండోరోజు ఆసుపత్రిలోని విధులు బహిష్కరించి స్థానిక పరిపాలనాధి కారి కార్యాలయం ఎదురుగా రెండోరోజు ఆందోళన చేశారు. దీంతో అసుపత్రిలోని పలు వార్డులలోను, ల్యాల రోగులు ఇబ్బందులకు గురి అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న ఆందోళనలో భాగంగా అయానాంలో నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో మొత్తం 26మంది సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో వాస్, రామకృష్ణ, శర్మ, రామయ్య, వీరభద్రరావు, శ్రీనివాస్, మంగతయారు, మానస, మేరిమాత తదితరులు పాల్గొన్నారు.

## యానాం ఆసుపత్రిలో 223 మందికి కంటిశస్త్ర చికిత్సలు

యానాం : యానాం ప్రభుత్వ సామన్య అసుపత్రిలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి - క ృష్ణారావు నేత ృత్వంలో కంటికి సంబందించిన నిపుణులతో నిర్వహించిన ప్రత్యేక ఐ క్యాంపులో 12 మందికి కంటిశస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు ఆరోగ్యశాఖ డిడి కాశి సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి అవరణలో గత వారం రోజులగా జరిగే ఈ శిబిరంకు మంచి స్పందన వచ్చింద న్నారు. శిబిరంలో కంటికి సంబంధించి వైద్య పరీక్షలు చేసి అవసరమైనా 23 మందికి కంటి ఆపరే షన్లు చేశారు. వీరిలో 20 మందికి అంగవైకల్యం ద ృవీకరణ పత్రలను అందజేశారు. ఈ శిబిరంలో ఎన్ఎపి ఎన్పిసిబి అధికారి డాకర్ తనిఖాచలం. కంటివైద్యులు డాక్టర్ ఎజె బోస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కవిత. శ్రీవిద్యా, మెటీన్‌జానకీ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన శిక్షణా శిబిరం

యానాం : యానాం శివారు దరియాలతిప్ప గ్రామంలో చేతి ఉత్పత్తులలో మహిళలకు గత మూడు నెలలుగా ఇచ్చిన శిక్షణ శిబిరం మూగిసింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పుదుచ్చేరికి చెం దిన ఇంటిగ్రేటెడ్ డిజైన్, టెక్నికల్ డెవలప్మెంట్ వర్క్ షాప్ సంస్థ యానాం నియోజకవర్గ పరిధిలో వ ఎ హిళలకు చేతి ఉత్పత్తుల వివిధ అంశాలలో శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ముగిసిన కార్యక్రమ 10లో యానాం సహకార శాఖ అధికారి లంక విద్యసాగర్, ముమ్మిడి శంకర్, అబ్దుల్ రజాక్, సంస్థకు చెందిన ప్రతినిధులు అవినాష్ మోహన్కన్న, మంగదేవి, తదితరులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన 40 మంది మహిళలకు సహకార శాఖ అధికారి లంక విద్యసాగర్ సర్టిఫికెట్లను ఆందజేశారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలని సోప్ యూనిట్ కార్మికుల ధర్నా

**- కనీస వేతనాలు నెలకు 18 వేల రూపాయలు ఇవ్వాలి**

**- రాష్ట్రంలో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ జాబితాలో కలపాలి**



అరకులోయ : అరకులోయ మండలంలో గల సబ్బుల తయారి కేంద్రం కార్మికులు సిఐటియు మండల కార్యదర్శి పొద్దు.బాలదేవ్ ఆధ్వర్యంలో 48 గంటలు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లా డుతూ గత 12 సంవత్సరాల నుండి కార్మికులు సబ్బులు తయారీ కేంద్రంలో పని చేస్తు న్నారని రోజుకు తమ గ్రామాల నుండి 10,12 కిలో మీటర్ల దూరం కాలి నడక నడచి వస్తున్నారని వారికి ఎటువంటి ఉద్యోగ భద్రత గాని గుర్తింపు కార్డులు గాని లేదని అన్నారు వారు చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్నారు. గతంలో పీసు రేటుకె పని చేసేవారని అయితే వారికి నెలకు రెండు వేల నుండి మూడు వేల వరకు ఆదాయం వచ్చేదని అది సరిపోయేది కాదని గత ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో గత ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తించి సోప్ కేంద్రం కార్మికులకు 6 వేల రూపాయలు జీతం పెంచారు. అయిన నేటి నిత్యవసర ధరలు,బడిపిల్లల చదువుల ఫీజులు ఇంటి అద్దెలు చెల్లించాలేని పరిస్థితి ఎదుర్కొంటున్నామని అన్నారుఇప్పటికైనా సంబందిత అధికారులు,మరియు ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ధర్నా ఉద గృతం చేస్తామని అన్నారు.ఈ ధర్నాలో సిఐటియు నాయకులు కె.రామరావు అలాగే కార్మికులు వంతల సింహాద్రి (అధ్యక్షులు) కార్యదర్శి కొర్ర.దాసుబాబు సభ్యులు ప్రభాకర్ రావు కె.సింహాచలం, వి.పద్మ, జ్ఞానామని తదితరులు పాల్గొన్నారు.

# మంద బైల భూములను ఇళ్ల స్థలాలకు కేటాయించడంపై గ్రామస్తుల ఆగ్రహం



ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో కృష్ణా పురం గ్రామంలో రెండు ఎకరాల 70 సెంట్లు మంద బైల భూము లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇళ్ల స్థలాలకు కేటా యించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 664 సర్వే నెంబర్ గల ఈ భూమి ప్రభుత్వంకు చెంది నప్పటికీ కృష్ణాపురం గ్రామంలో ఉన్న గొల్లలు గొర్రెలకు కాసు కునేందుకు ఉన్న భూమిని ఉన్న పళంగా లాక్కోవడం సరికాదని, ఈ భూములు తాతల కాలం నుండి వస్తున్నాయని, అయి నప్పటికీ ఈ స్థలంలో ఉన్న కొబ్బరి చెట్లను నరకడం పై గ్రామస్తులు అధికారులను అడ్డుకున్నారు. సామాన్య ప్రజలు చెట్లను నరికితే వాల్టా యాక్ట్ కింద కేసు నమోదు చేసే రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు వాల్టా యాక్ట్‌ను తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నారు. 40 సంవత్సరాల నుండి చెట్టు నుంచి వచ్చే ఫలసాయాన్ని ఆక్షన్ వేసుకుంటున్నారు అని సుమారు 150 కొబరి చెట్లు, నెరేడు చెట్లు జెసిబితో తొలగించడం సరికాదని ప్రశ్నించారు. దీనిపై అధికారులను వివరణ కోరగా సమాధానం చెప్పేందుకు అధికారులు ముఖం చాటేస్తున్నారు.

# పాడి రైతుల శ్రేయస్సే హెరిటేజ్ డెయిరీ లక్ష్యం





హెరిటేజ్ డెయిరీ ఈడి నారా బ్రాహ్మణి

అచ్యుతాపురం : పాడిరైతుల శ్రేయస్సే లక్ష్యంగా హెరిటేజ్ డెయిరీ పనిచేస్తుందని డెయిరీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక హెరిటేజ్ డెయిరీని సందర్శించారు. అనంతరం మండలంలో జంగులూరు గ్రామానికి చెందిన పాడిరైతు మృతి చెందడంతో, మృతిని కుటంబాన్ని పరా మర్శించి భార్య దేవుళ్ళమ్మకు రూ. 25 వేలు నగదును అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీకి పాలు పోసే పాడిరైతుల కోసం పలు సంక్షేమ పత కాలు అమలు చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ వి.దివాకరరావు, రిజనల్ మేనేజర్ నాగ అప్పారావు, అచ్యుతాపురం శాఖ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు, మేనేజర్ ఆర్ వై నాయుడు, జంగులూరు మాజీ సర్పంచ్ లాలం నాగేశ్వరరావు, సత్యనారాయణ, నాగ రాజు, కొటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 15, 31, 44 వార్డులలో ప్రజాదర్బార్ కార్యక్రమం



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతీ మంగళవారం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబడుతున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో 15, 31, 44వార్డులకు సంబంధించిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఆకాంక్షతో ఏదైనా అత్య వసర సమస్య ఎదురైతే తక్షణమే సమ స్యల వద్దకు వెళ్లి సంబంధిత అధి కారులతో మాట్లాడి సమస్య లను క్లియర్ చేస్తున్నారు. మంగళవారం కార్యక్రమంలో ప్రధానంగా చాలా మందికి పెన్షన్లు తీసివేయటం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై సంబంధించిన అధికారులతో మాట్లాడి పునఃపరిశీనల చేయాలని కొత్త ఫార్మాట్‌లో కోరడం జరిగింది. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్స్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 15వవార్డు ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31వవార్డు ప్రెసిడెంట్ నున్న నాగేంద్ర, 44వవార్డు ప్రెసిడెంట్ చిన్ని కుమార్, రమేష్, శివప్రసాద్, జె.కృష్ణ, వెంకటరెడ్డి,వాసు, రాంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఎల్లమ్మ జాతర



భీమునిపట్నం : స్థానిక రెల్లివీధిలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి జాతర ఘనంగా జరిగింది. ఈ జాతర సందర్భంగా సోమవారం తోలేళ్ళ ఉత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని నేల వేషాలు, సాము గరిడి, తప్పెట గుళ్ళు, చిడతలు, చెక్క భజనలు వివిధ రకాల వేషాలే కాకుండా కనులు మిరుమిట్లు గొలిపే బాణ సంచాలతో అమ్మవారిని తీసుకుని వచ్చారు. అదేవిధంగా మంగళవారం అనుపు ఉత్సవం నిర్వ హించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు వెరుపండా రామారావు, శేఖర్, కుమార్‌లు అమ్మ వారిని దర్శించు కునేందుకు వచ్చిన భక్తులకు పూజలు నిర్వహించారు. బుధ వారం అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించ నున్నట్లు పూజా రులు తెలిపారు.

# పోర్టును సందర్శించిన శాసనసభ, ఎస్టీ కమిషన్



విశాఖపట్నం: ఎమ్మెల్యే, పోలవరం ఛైర్మన్ టి.బాలరాజు, శాసనసభ ఎస్టీ కమిటీ మంగళవారం విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌లో పర్యటించింది. విశాఖ పట్టణం పోర్టు డిప్యూటీ ఛైర్మన్ పి.ఎల్.హరనాథ్ కమిటీకి సాదర స్వాగతం పలికారు.

పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలను కమిటీ సభ్యులు నేరుగా పరిశీలించారు. పోర్టు డిప్యూటీ ఛైర్మన్ పి.ఎల్ హరనాథ్ పోర్టులో జరుగుతున్న కార్యకలా పాలను వారికి వివరించారు. పోర్టులో ఉన్న మౌలిక వసతులు, సరుకు రవాణా కు ఉన్న సదుపాయాలు, ఆధునికీకరణ, యాంత్రీకరణ, కవర్డ్ స్టోరేజ సదుపాయం, సోలార్ పవర్, పోర్టు అంతర్గత అవసరాల కోసం వినియోగిస్తున్న నీటి శుద్ధి కేంద్రం, పెట్టుబడుల అవకాశాలు, ఎగుమతి, దిగుమతులు వంటి అంశాలను కమిటీకి వివరించారు. వీటితో పాటుగా విశాఖపట్నం పోర్టు ట్రస్టులో ఇటీవలే చేపట్టిన పలు అంశాలను కమిటీకి వివరించారు.

కేప్, సూపర్ కేప్ నౌకలను ఇన్నర్ హార్బర్ లోకి తీసుక వచ్చేందుకు సింగపూర్‌లో చేపట్టిన అనుకరణ అధ్య యనం గురించి కమిటీకి వివరించారు.

విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ లో జరుగుతున్న కార్యకలాపాల పట్ల కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది పోర్టు చేపడుతున్న అభివృద్ధి పను లకు తమ వంతు సహకారం అందిస్తామని కమిటీ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో పోర్టు విభాగాల అధిపతులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా గ్రావెల్ తరిలిస్తే సహించేది లేదు

**టీడీపీ పెందుర్తి ఇంఛార్జి బండారు అప్పలనాయుడు**



పరవాడ : సర్వేనెంబర్ ఒకటిలో ఇళ్లపట్టాలు పేరులుతో అక్రమంగా గ్రావెల్ ను తరిలిస్తూ సొమ్ము చేసుకుంటూన్న లారీలును మంగళ వారము పెందుర్తి టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బండారు అప్పలనాయుడు అడ్డు కున్నారు. ఈగ్రావెల్ ఎక్కడుకుతరిలిస్తున్నారో చెప్పండి అనే ప్రశ్నకు సమాదానంలేదు అని అప్పలనాయుడు అన్నారు. వాళ్ళు దగ్గర సమాదానం లేక పోవడముతో అక్కడే వంట వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికైనా అదికార్లు స్పందించి చర్యలు చేపట్టుకుపోతే సహించేదిలేదుని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గోర్లి కనకారావు, మాజీ ఎంపిటిసిలు గోర్లి శ్రీను వాసురావు (డాక్టర్), పైల రధాల సన్యాశిరావు, ఇందలకొండలరావు, మండలపార్టి టిడిపి అద్యక్షులు బొండా సన్నిదేముడు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పైల రామ చంద్రరావు, రెడ్డిశ్రీనువాసురావు , మండలములో గల సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మెగా ఫ్యామిలీ యువత ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన రామరాజుకు అభినందనలు



గాజువాక : రాష్ట్ర మెగా ఫ్యామిలీ యువత ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన యు రామ రాజుకు ఉత్తరాంధ్ర మెగా ఫ్యామిలీ అభిమానులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశం లో రాష్ట్ర మెగా ఫ్యామిలీ యువత ఉపాధ్యక్షుడు రామరాజు మాట్లాడుతూ ఇంత చక్కటి అవకాశం ఇచ్చిన మెగా అన్నయ్య కొణిదల నాగబాబుకి, అఖిల భారత మెగా ఫ్యామిలీ యువత అధ్యక్షులు రవణంస్వామి నాయుడు నా మీద నమ్మకంతో రాష్ట్ర మెగా ఫ్యామిలీ యువత ఉపాధ్యక్షుడు గ నియమించినందుకు మందుగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని, నిలబెట్టుకుంటామని, రాబోయే రోజుల్లో జరగనున్న మెగా పవర్ స్టార్ రామచరణ్ బాబు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించేం దుకు పూర్తిగా నా బాధ్యతగా తీసు కొని, స్థానిక అభిమానులు సహకారాలు తీసుకొని వేడుకులను అత్యంత వైభవంగ జరిపిద్దామన్నారు. బ్లడ్ డొనేషన్ కాంప్స్ తో పాటు పలు సేవా కార్యక్రమాలు చేయిస్తానని అన్నారు. అలాగే నాకు ఈ పదవి రావటానికి సహకరించిన ఉత్తరాంధ్ర మెగా ఫ్యామిలీ యువత మాజీ అధ్యక్షుడు, అధ్యక్షుడు, గల్లా కొండలరావు , ఉత్తరాంధ్ర మెగాఫ్యామిలి యువత, గాజువాక మెగాఫ్యామిలి యువత అధ్యక్షులు పోలారౌతు వెంకట రమణ, గాజువాక మెగా ఫ్యామిలీ యువత గౌరవ అధ్యక్షుడు కొయిలాడ శ్రీనివాసరావు మరియు అనకా పల్లి, కశింకోట మెగా అభిమానులకు, ఉత్తరాంధ్ర అభిమానులకు మరియు గౌరవ కార్యదర్శి ఎం.దేముడు కు, ప్రధాన కార్యదర్శి బొంతు కనకరాజు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగాఫ్యామిలీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యురేకా ఫోర్బ్స్ నుంచి శక్తివంతమైన ఏసీలు లాంచింగ్

తిరుపతి : అక్వాగార్డ్ వాటర్ ప్యూరిఫయర్స్ తయారీ సంస్థ, మార్కెట్ అగ్రగామి అయిన యురేకా ఫోర్బ్స్ లిమిటెడ్ నేడిక్కడ భారతదేశవ్యాప్త దేశ మొట్టమొదటి "హెల్త్ కండీషనర్' ఫోర్బ్సను ఆవిష్కరించింది. ఈ తరహాలో మొదటిదైన ఫోర్బ్స్ హెల్త్ కండీ షనర్ సాధారణ ఎయిర్ కండీషనర్స్ కంటే ఒక అడుగు ముందు ఉంటుంది. ఎయిర్ కండీషనర్ల మార్కెట్ పెనెట్రేషన్ 6% గా ఉంటూ, వినియోగదారుల అవసరాలు మారిపోతూ ఉన్న సంద ర్భంలో ఫోర్బ్స్ చల్లదనానికి మించి మరెంతో చేసింది.

## పలకా రవి ఆధ్వర్యంలో అభిమాన నాయకులకు క్షీరాభిషేకం



అనకాపల్లి : వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి ఆధ్వర్యంలో విజయరామరాజుపేటకు చెందిన మహిళలు మంగళవారం విన్నూతన రీతిలో రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. దీనిలో భాగంగానే వారు వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి తమ మనోగతాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ఉందని, వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాల ద్వారా లబ్దిపొందుతున్న మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే అమర్‌నాద్‌ను దైవ సమానులుగా భావిస్తున్నారని అన్నారు. గడప గడపకు వెళ్లి ప్రతీ వృద్దురాలకు, వితంతువుకు, వికలాంగులకు ఫించను ఇస్తున్న ఘనత ఒక్క జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ లబ్దిదారుడు రాజకీయలాలకు అతీతంగా సంక్షేమ పథకాలు పొందుతున్నారంటే అది ఒక్క జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హాయంలో మాత్రమే సాధ్యపడిందని ప్రజలంతా తెలుసుకున్నారని, చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ చేయిస్తున్న సంక్షేమం విలువ ఎంటో స్ధానిక సంస్ధల ఎన్నికలలో వైసీపీ అన్నిచోట్ల విజయభోగట్ట ఎగరవేసాక తెలుస్తుందన్నారు.

# కరోనాపై భారత్ ఆంక్షలు ఇవే..

న్యూఢిల్లీ : ప్రాణాంతక కరోనా వైరస్(కోవిడ్-19) ప్రపంచాన్ని వణికిస్తున్న సంగతి తెలిసిందే. భారత్‌లో కూడా కరోనా కేసులు నమోదు అవుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారత్‌లో కరోనా విస్తరించడకుండా చర్యలు చేపట్టడంతోపాటు.. పలు దేశాల నుంచి భారత్‌లోకి ప్రవేశించేవారిపై అంక్షలు విధించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. తక్షణమే ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని పేర్కొంది. అంతేకాకుండా విదేశీ ప్రయాణాలపై కీలక సూచనలు చేసింది. మార్చి 3వ తేదీకి ముందు ఇటలీ, ఇరాన్, దక్షిణ కొరియా, జపాన్ దేశస్థులకు జారీచేసిన రెగ్యులర్, ఈ వీసాలపై తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. అత్యవసర కారణాలతో భారత్ రావాలనుకునేవారు సమీపంలోని భారత ఎంబసీని సంప్రదించి కొత్త వీసాలను పొందాలని సూచించింది. చైనా దేశీయులకు ఫిబ్రవరి 5కు ముందువరకు జారీచేసిన రెగ్యులర్, ఈ వీసాలను తాత్కాలికంగా రద్దు చేసిన కేంద్రం.. ఆ నిర్ణయం ఇంకా కొనసాగుతుందని వెల్లడించింది. అత్యవసర కారణాలతో భారత్ రావాలనుకునేవారు సమీపంలోని భారత ఎంబసీని సంప్రదించి కొత్త వీసాలను పొందాలని సూచించింది. ఫిబ్రవరి 1 తర్వాత చైనా, ఇరాన్, ఇటలీ, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు వెళ్లిన విదేశీయుల రెగ్యులర్, ఈ వీసాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. ఆ జాబితాలో ఎవరైనా అత్యవసర కారణాలతో భారత్ రావాలనుకునేవారు సమీపంలోని భారత ఎంబసీని సంప్రదించి కొత్త వీసాలను పొందాలని సూచించింది. పైన పేర్కొన్న దేశాలకు చెందిన దౌత్యవేత్తలకు, ఐకరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు చెందిన ప్రతినిధులకు, ఓసీఐ కార్డుదాలకు, విమాన సిబ్బంది అంక్షల నుంచి మినహాయింపు కల్పించింది. అయితే వారికి ఎయిర్‌పోర్ట్‌లలో స్క్రీనింగ్ తప్పనిసరని పేర్కొంది. అంతర్జాతీయ విమనాల ద్వారా భారత్‌లోకి వచ్చే ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌లలో సరైన వివరాలతో కూడిన సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్‌ను సమర్పించడం తప్పనిసరి చేసింది. భారత్‌లో నివసించే అడ్రస్, ఫోన్ నెంబర్‌తో కూడిన సమచారాన్ని అందులో పొందుపరచాలి. అలాగే ట్రావెల్ హిస్టరీ వివరాలను ఇమ్మిగ్రేషన్ అధికారులకు సమర్పించాలి. చైనా, దక్షిణ కొరియా, జపాన్, ఇరాన్, ఇటలీ, హాంకాంగ్, వియత్నాం, మలేషియా, ఇండోనేషియా, నేపాల్, థాయ్‌లాండ్, సింగపూర్, తైవాన్ నుంచి నేరుగా కానీ, ఇతర ప్రదేశాల్లో పర్యటించి గానీ ఇండియాలోకి వచ్చే ప్రయాణికులు(భారతీయులు, విదేశీయులు) ఎయిర్‌పోర్ట్ అడుగుపెట్టగానే స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపింది. చైనా, ఇరాన్, కొరియా, ఇటలీల వెళ్లకుండా ఉండాలని భారతీయులకు సూచించింది. అలాగే కోవిడ్-19 ప్రభావిత ప్రాంతాలకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని తెలిపింది.



ఏపీఎన్జీవో ( ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం) సహాయ అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన చౌదరి పురుషోత్తం నాయుడు మంత్రి ధర్మాన కృష్ణదాస్‌ని మబగాం క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లాలో అసోసియేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు గురించి వివరించారు. పలువురు ఎన్జీవో నేతలు కూడా మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు రూ.5 కోట్లు విడుదల



కోటవురట్ల: జల్లాలో గుర్తించిన 18 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలు నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులను విడుదల చేసినట్లు గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం సూపరిండెంటెంట్ ఇంజనీర్ రవికుమార్ తెలిపారు.

మంగళవారం కోటవురట్ల మండలం ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామమైన తంగేడులో కోటి 90లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రక్షిత మంచినీటి పథకం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటవురట్ల మండలంలో ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలు తంగేడుతో పాటు విశ్వానాధపురం, సుంకపూర్ గ్రామానికి రూ.52లక్షలు, విశ్వనాధపురం గ్రామానికి 20లక్షల రూపాయలు ప్రత్యేక రక్షిత మంచినీటి పథకాల నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. సకాలంలో వీటి పనులను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 32వేల వ్యక్తిగత మరుగుదొడ్లు కొత్తగా మంజూరైనట్లు తెలిపారు. ఒక్కొక్క దానికి రూ.12వేలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. పారిశుద్యం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ పద్మజ పాల్గొన్నారు.





అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు అనగా మంగళవారం సాయంత్రం కె.కె. ఐ కేర్ వారి సౌజన్యం తో హైవే రోడ్డు లో గల జనరేషన్ యువ సంస్థ లో సుమారు 55 మంది బాలికలకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్నవారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అశ్విని, గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి లలితా రెడ్డి, అధ్యక్షురాలు ఇల్లూరి. ఇందిరా దేవి, కార్యదర్శి శిరీష, కోశాధికారి శేషుమని, డిప్యూటీ గవర్నర్ వి.ప్రమీల, జిల్లా సమన్వయకర్త కె.మాధవి, జాలి వాకర్ హిమబిందు, మహాలక్ష్మి. పాల్గొన్నారు.

## టైలర్స్ కోలనిలో జెడ్సి పర్యటన



మధురవాడ, మహా విశాఖ 5వ వార్డు టైలర్స్ కోలని, శ్యామ్ నగర్ తదితర ప్రాంతాలలో జోన్ వన్ కమీషనర్ బి.రాము పర్యటించి, కాలనీ వాసుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రధానంగా రోడ్లు, వీధి లైట్లు మొదలగు సమస్యలు స్థానికులు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే వాటిని పరిస్కహరిస్తామని తెలిపారు.

అక్కడే ఉన్న మహిళలకు తడి పొడి చెత్తలను ఏ విధంగా వేరు చేసి శానిటరీ సిబ్బందికి అందించాలలో అవగాహన కల్పించారు, అలాగే నగరప్పాలెంకు వెళ్లే మాస్టర్ ప్లాన్ రహదారి ఎంట్రన్స్ వద్ద మూతలేని మ్యాన్ హోల్ ను, కాలువను పరిశీలించి మ్యాన్ హోల్ మూతను, కాలువను త్వరగా మరమత్తు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో 5 వ వార్డు వైసీపీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, కుడితి రామారావు, వి. మారుతి ప్రసాద్, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, బంగారు ప్రకాష్, మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ సెక్రటరీలు, వార్డు వాలంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షునిగా డా.పాండురంగారావు



కాకినాడ: కాంగ్రెస్ పార్టీ తుని నియోజకవర్గం ఇంచార్జ్ చిలకోటి డాక్టర్ పాండురంగారావు కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా తుని పట్టణంలో ఆపార్టీ కార్యాలయంలో అభినందన సభ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు షేక్ సుభాని అధ్యక్షతన నిర్వహి ంచారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయ కులు,కార్యకర్తలు అభిమానులు ఆయన పుష్పగుచ్ఛాలు తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ పాండురంగారావు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎంతో నమ్మకంతో తనకిచ్చిన పదవులు నీతి నిజాయితీగా పనిచేసి పార్టీ పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

ఈనెల 5న కాకినాడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం జరుగుతుందని పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సునీతకు డాక్టర్ ఆఫ్ ఫిలాసపీ అవార్డు



కాకినాడ: పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు శ్రీమతి ఇ.సునీత సిద్ధాంత వ్యాసం "కాంప్రహెన్సివ్ మెషిన్ లెర్నింగ్ టెక్నిక్స్ ఫర్ సెంటిమెంట్ అనాలిసిస్ ఆన్ సంస్క్రీ కార్పొర" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. శ్రీమతి ఇ.సునీత తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడ జెఎన్‌టియుకె డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ప్రొ.ఎల్.సుమలత గారి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం శ్రీమతి ఇ.సునీత కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) సిఎస్ఈ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## హార్దిక్ బాదుడే బాదుడు

ముంబై: టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. వెన్నుగాయానికి శస్త్ర చికిత్స చేయించుకున్న తర్వాత బరిలోకి దిగిన తొలి దేశవాళీ టోర్నీలో హార్దిక్ మెరుపులు మెరిపిస్తున్నాడు. డీవై పాటిల్ టీ20 కప్‌లో భాగంగా రిలయన్స్-1 జట్టు తరఫున ఆడుతున్న హార్దిక్ మరోసారి చెలరేగిపోయాడు. శనివారం బ్యాంక్ ఆఫ్ బరోడాతో జరిగిన మ్యాచ్‌లో 5 బంతుల్లో ఒక ఫోర్, నాలుగు సిక్స్‌లతో 38 పరుగులు సాధించిన హార్దిక్.. మంగళవారం సీఏజీతో జరిగిన మ్యాచ్‌లో వీరవిహారం చేశాడు. 39 బంతుల్లో 7 ఫోర్లు, 10 సిక్స్‌లతో 105 పరుగులు సాధించాడు. గ్రౌండ్ నలుమూలలా షాట్లు కొడుతూ పరుగుల మోత మోగించాడు. ఈ క్రమంలోనే 37 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇన్నింగ్స్ ఆరంభం మొదలు హార్దిక్ ఎదురుదాడి చేయడంతో సీఏజీ బౌలర్ల దగ్గర సమాధానం లేకుండా పోయింది. హార్దిక్ సెంచరీ సైతం సిక్స్ కొట్టి పూర్తి చేసుకోవడం మరో విశేషం. వి జీవరాజన్ వేసిన ఇన్నింగ్స్ 15 ఓవర్‌లో హార్దిక్ 26 పరుగులు సాధించాడు. ఇందులో మూడు సిక్స్‌లు, రెండు ఫోర్లు ఉన్నాయి. హార్దిక్ ధాటిగా బ్యాటింగ్ చేయడంతో రిలయన్స్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసింది. గతేడాది సెప్టెంబర్‌లో వెన్నుగాయంతో టీమిండియాకు దూరమైన హార్దిక్.. శస్త్ర చికిత్స తర్వాత న్యూజిలాండ్ ఎ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. కాగా, చివరి నిమిషంలో హార్దిక్ ఇంకా కోలుకోలేకపోవడంతో ఆ పర్యటనకు దూరమయ్యాడు. ప్రస్తుతం హార్దిక్ పూర్తిగా కోలుకోవడంతో ఇక టీమిండియా రీఎంట్రీ ఒక్కటే మిగిలి ఉంది.

## కాకినాడలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మహాసభలు జాతీయ రాష్ట్ర నేతలు రాక



కాకినాడ: అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 21వ రాష్ట్ర మహాసభలు ఈనెల 5 6 తేదీల్లో కాకినాడలో నిర్వహిస్తున్నట్లు మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపాక మధు వెల్లడించారు మంగళవారం ఉదయం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించారు .మధు మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత పాత్ర కీలకమైందని యువతరంలో ప్రగతిశీల ,అభ్యుదయ భావాలను దేశభక్తి లౌకిక ప్రజాస్వామిక ఆలోచనా నైతిక విలువలను మానవత్వాన్ని నిర్వహించడంలో అఖిలభారత యువజన సమైక్య నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు .నిరంతరం యువజన ఉద్యమాలను చేపడుతుందని నిరుద్యోగ సమస్యపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఏఐవైఎఫ్‌దేఅన్నారు.భారత రాజ్యాంగం ,లౌకిక వ్యవస్థ ప్రమాదం ప్రమాదంలో పడిన నేపథ్యంలో అఖిలభారత యువజన సమైక్య రాష్ట్ర మహాసభలు చారిత్రిక నగరమైన కాకినాడలో జరుగుతున్నాయని ఈ మహాసభలలో రాబోయే ఉద్యమాలను మరింత ఉద్యమాలు చేయడానికి చర్చలు జరుగుతాయన్నారు.ఈ మహాసభలను కాకినాడ సూర్యకళామందిరంలో కార్యక్రమం జరుగుతుందన్నారు ఈ మహాసభలను జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై ప్రారంభిస్తారన్నారు.ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రావుల వెంకయ్య ,ఈశ్వరయ్య ,ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షా ప్రధాన కార్యదర్శులు అఫ్సర్,లెనిన్ బాబులు పాల్గొంటారని ఆయన తెలియజేశారు .6తేదీఉదయం 10 గంటలకు భారత రాజ్యాంగం పాలకుల విధానాలు యువత కర్తవ్యం అనే అంశంపై వీక్షణం ఎడిటర్ ఎన్ వేణుగోపాల్ ప్రసంగిస్తారని,ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి కూడా పాల్గొంటారన్నారు.కావున ఈ మహాసభలను విజయవంతం చేయడం కోసము అందరి సహకారం కావాలన్నారు.ఈ పాత్రికేయుల సమావేశంలోలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్,ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొమ్మసాని రవిచంద్ర ,వై బాబి ,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లోవరత్నం పాల్గొన్నారు.

## చేపల మార్కెట్ సమస్యలపై మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా




కాకినాడ: కొత్తపేట చేపల మార్కెట్ మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అంతకుముందు చేపల మార్కెట్ నుండి ప్రారంభమైన ర్యాలీ మార్కెట్ ,సుభాస్ చంద్ర బోస్ బొమ్మ ,ఆనందభారతి మీదుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంది.అనంతరం ఎంహెచ్ ఓ ఆఫీస్‌ను ముట్టడించారు.దీంతో ఎంహెచ్‌వో తానే స్వయంగా మార్కెట్కికి వస్తానని హామీ ఇవ్వడంతో మున్సిపల్ గేటు ఎదుట ధర్నాకొనసాగించారు.ఈధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ కొత్తపేట మార్కెట్ సుమారు 70 సంవత్సరాలుగా ఇక్కడే ఉందని అటువంటిది కొంతమంది వ్యక్తులు ఈమార్కెట్ని ఏదోవిధంగా తరలించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని అందులో భాగంగానే పక్కన ఉన్న బయట వ్యక్తులు వారు మహిళలను చూడకుండా దాడి చేస్తున్నారని వెంటనే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.మూడు రోజుల్లో ఈ సమస్యను పరిష్కారం కాకపోతే ఆందోళన ఉదృత చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్ ,సిపిఐ నాయకులూ బొమ్మసాని రవిచంద్ర ,జి లోవరత్నం ,సాయమ్మ ,సింహాచలం నాగమణి తదితరులు పాల్గున్నారు.

## 33 పైసలు ఎగిసిన రూపాయి.. మళ్లీ

ముంబై: దేశీయ స్టాక్‌మార్కెట్లతోపాటు దేశీయ కరెన్సీ రూపాయికూడా మంగళవారం భారీగా పుంజుకుంది. సోమవారం నాటి ముగింపుతో పోలిస్తే రూపాయి 72.50 వద్ద ప్రారంభ మైంది. అనంతరం 33 పైసలు పెరిగి 72.43 కు చేరుకుంది. కానీ ఈ లాభాలను నిలబెట్టుకోలేకపోయిన రూపాయి 72.64 వద్ద కొనసాగుతోంది. సోమవారం రూపాయి 72.76 ఏడాది కనిష్టం వద్ద స్థిరపడిన సంగతి తెలిసిందే. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ ముడి చమురు ఫ్యూచర్స్ 2.41 శాతం పెరిగి బ్యారెల్కు 53.15 డాలర్లకు చేరుకుంది. అయితే బంగారం ధరలు ఫ్యూచర్స్ లో స్వలంగా తగ్గా, వెండి ధరలు పుంజుకున్నాయి. అటు దలాల్ స్ట్రీట్‌లో, ఇటు కరెన్సీ మార్కెట్లో కూడా కరోనావైరస్ ఆందోళన కొనసాగుతోంది.

# బీసీలపై కక్షతోనే ఇలా చేశారు

### తెదేపా అధినేత చంద్రబాబు

అమరావతి: సీఎం జగన్ అసమర్థత వల్లే స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గాయని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. 33ఏళ్ల పాటు ఉన్న రిజర్వేషన్లను కాపాడలేకపోయారని... బీసీలపై కక్షతోనే ఇలా చేశారని ఆయన ఆక్షేపించారు. వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వాల్సిన అవసరముందని చెప్పారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. క్షేత్రస్థాయి నుంచే సమర్థమైన నేతలు రావాలనే ఉద్దేశంతో 1987 స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 27 శాతం, 1995లో 34 శాతం రిజర్వేషన్ కల్పించామని ఆయన గుర్తు చేశారు. రిజర్వేషన్ల పెంపుతో అనేక బీసీ కులాలు రాజకీయంగా పైకి ఎదిగాయని చెప్పారు. ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు వెళ్లే బీసీలకు 24 శాతం మాత్రమే వస్తాయి. అదే జరిగితే 1987లో ఇచ్చిన రిజర్వేషన్ల కంటే మూడు శాతం తగ్గుతుంది. అమరావతిని నాశనం చేసేందుకు దానికి సంబంధించిన కేసు కోసం దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో న్యాయవాది ముకుల్ రోహత్గిని తీసుకొచ్చారు. ప్రభుత్వ ధనాన్ని ఆయనకు దోచిపెట్టారు. అదే బీసీ రిజర్వేషన్ల కేసు విషయంలో మాత్రం శీతకన్ను వేస్తున్నారు. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సీఎం జగన్ తో పాటు న్యాయవాదుల వైఫల్యమిది. మండలి రద్దు కోసం దిల్లీ వెళ్లి లాబీయింగ్ చేశారు. ప్రధాని, కేంద్ర హోంమంత్రిని కలిశారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్లు కాపాడటంపై ఎందుకు శ్రద్ధ పెట్టలేదు అని చంద్రబాబు ప్రశ్నించారు. ఆ ఇద్దరూ మీ వాళ్లు కాదా? తెదేపా హయాంలో బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చి నిధులు కేటాయించాం. బీసీలకు ప్రత్యేకంగా కేటాయించిన రూ.3600 కోట్లను మళ్లించారు. ఆదరణ పథకం కింద పంపిణీ చేయాల్సిన పనిముట్లను గోదాముల్లో ఉంచారు. 7లక్షల మంది బీసీ నిరుద్యోగ యువత స్వయం ఉపాధికి దరఖాస్తు చేస్తే ఫలితం లేకుండా పోయింది. బీసీలు ఎక్కువగా ఉండే శాసన మండలిని రద్దు చేస్తామంటున్నారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై హైకోర్టులో కేసు వేసిన బీసీ రామాంజనేయులు, బిర్రు ప్రతాపరెడ్డి వైకాపాకు చెందిన వాళ్లు కాదా? కావాలనే కేసు వేసి రిజర్వేషన్లు అడ్డుకున్నారు . అసత్యాలు చెప్పడం వైకాపా నేతలకు అలవాటుగా మారింది అని తెదేపా అధినేత ఆరోపించారు.

# రిజర్వేషన్ విధానం అమలు పట్ల హర్షం

- భవిష్యత్తులో సైతం రిజర్వేషన్ విధానం అమలు జరపాలి
- ఏపి షెడ్యూలు తెగల సంక్షేమ శాసన సభ కమిషన్ అధ్యక్షుడు తెర్లం బాలరాజు



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆదివాసీలకు సంపూర్ణ న్యాయం చేసే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం పనిచేయడం హర్షణీయమని రాష్ట్ర షెడ్యూలు తెగల సంక్షేమ శాసన సభ కమీషన్ అద్యక్షులు తెల్లం బాల రాజు అన్నారు. మంగళవారం ఉదయం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ముందుగా ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. అనంతరం కమీషన్ అద్యక్షుడు, సభ్యులను వర్సిటీ తరపున వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సత్కరించారు. అనంతరం ఏయూ పూర్వవిద్యార్థుల సమావేశ మందిరంలో అధికార యంత్రాంగంతో కలసి సమీక్ష జరిపారు. వర్సిటీలో బోధన, బోధనేతర ఉద్యోగాల భర్తీలో రిజర్వేషన్ విధానం అమలు జరుపుతున్న విధానాన్ని పరిశీలించారు. బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ సత్వరం జరపాలని సూచించారు. రాజ్యాంగ పరంగా ఆదివాసీలకు రావలసిన రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీలో ఆదివాసీలకు పూర్తిస్థాయిలో అవకాశాలు, రిజర్వేషన్ అమలు జరపడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం గిరిజన ఉద్యోగులు, పరిశోధకులను ఉద్దేశించి కమీషన్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతోందన్నారు. నేడు భర్తీ చేసేప్రతీ ఉద్యోగంలో గిరిజనులకు రావలసిన భాగం వారికి లభిస్తోందన్నారు. రోస్టర్ విధానం అమలు చేస్తూ ప్రతీ నియామకం చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రికి గిరిజనుల కోసం గిరిజన సంక్షేమ కమిటీ, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, గిరిజన విశ్వవిద్యాలయం అందించడం నిదర్శనమన్నారు. వీటితో పాటు గిరిజన మహిళకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వడం గిరిజనులపై ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. నకిలీ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు పొందాలని ప్రయత్నించే వారి వలన నిజమైన లబ్దిదారులకు నష్టం జరుగుతోందన్నారు. నకిలీ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు పొదాలని ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నిస్తామన్నారు.

వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో జరిపే ప్రతీ నియామకంలో రిజర్వేషన్‌ను అమలు చేస్తామని, నోటిఫికేషన్ లేకుండా ఎటువంటి నియామకాలు జరిపేది లేదన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను శతశాతం అమలు చేస్తామని స్పష్టం చేశారు. కమీషన్ సహకారంలో పూర్తిస్థాయిలో ఆదివాసీలకు సంక్షేమ ఫలాలు అందించే దిశగా కృషిచేస్తామన్నారు.

కమిషన్ సభ్యులు శాసన సభ్యులు కె.భాగ్యలక్ష్మి, చెట్టి ఫల్గుణ, నాగులాపల్లి ధనలక్ష్మి, తలారి వెంకట రావు, ఎమ్మెల్సీ టి.రత్నభాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగుల నుంచి వినతులను స్వీకరించారు.

శారదాపీఠాన్ని సందర్శించిన

# డిప్యూటీ సీఎం పిల్లి సుభాష్ చంద్రబోస్



పెందుర్తిః శ్రీ శారదా పీఠాన్ని సోమవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ మరియు రాష్ట్ర గృహనిర్మాణశాఖా మంత్రి చెరుకువాడ శ్రీరఘునాధరాజు భక్తిశ్రద్ధలతో సందర్శించారు. విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారిని మరియు ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు గైకొన్నారు. ముందుగా పీఠప్రాంగణం గల శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి, శ్రీ దాసాంజనేయ స్వామి వారికి, శ్రీ వల్లీదేవసేన సహిత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మరియు శ్రీ మేధా దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీచరణులతో మరియు ఉత్తరపీఠాధిపతులతో ఏకాంతంగా ఆధ్యాత్మిక విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అధీప్ రాజు పాల్గొని పీఠాధిపతులు మరియు ఉత్తరపీఠాధిపతులు ఆశీస్సులు గైకొన్నారు.

# గీతం విదేశీ విద్యార్థుల స్వచ్ఛ భారత్



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులు బృందంగా ఏర్పడి "సయుక్త " పేరిట ప్రత్యేక ఉత్సవాన్ని మార్చి 7వ తేదీన నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ప్రచార కార్యక్రమంలో బాగంగా తేది: 3-03-2020న బీచ్ క్లీనింగ్ స్వచ్ఛ భారత్‌లో నిర్వహించారు.

ఆఫ్ఘనిస్థాన్, నేపాల్, భూటాన్, నైజేరియా, తైవాన్, ఘన, సిరియా, ఇథియోపియా, ఉగాండ దేశాలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని గీతం అంతర్జాతీయ విద్యార్థి విభాగం సహాయి డైరక్టర్ ఎస్ శ్రీలలిత తెలిపారు. ప్రపంచ శాంతిని కోరుతూ అంతర్జాతీయ విద్యార్థులు స్థానికి బీచ్ రోడ్డులో శాంతి ర్యాలీ చేయడంతో నిర్వహించారు. వికలాంగులైన బాలబాలికల సహాయార్ధం సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి విరాళాలు సేకరించనున్నారని ఆమె తెలిపారు.

డాక్టర్ పేటేటి ప్రేమానందంకు

# 'ఆణిముత్యం' ఉగాది పురస్కారం



ఆంధ్రా యూనివర్సిటీ : ఆంధ్రా విశ్వవిద్యాల యంలో డిపార్టుమెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతిగా పని చేస్తున్న డా. పేటేటి ప్రేమానందంను 'ఆణిముత్యం' ఉగాది పురస్కారానికి ఎంపిక చేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును మార్చి 15న డాబాగార్డెన్స్ లోని ప్రేమసమాజం హాల్‌లో ప్రముఖుల సమక్షంలో వీరికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డు కింద సర్టిఫికెట్, మెమెంటో, గోల్డ్ మెడల్స్, సన్మానపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. డా. ప్రేమానందం సమాజానికి, ఉపాధ్యాయ రంగానికి, ముఖ్యంగా దళితుల అభ్యున్నతికి పాటుపడుతున్నందుకుగాను ఈ అవార్డుకు ఎంపిక చేశామని తెలిపారు. వీరు దళితుల అభ్యున్నతిపై మరియు సేవా కార్యక్రమాలపై రూపొందించిన 4 నిమిషాల నిడివి గల వీడియో సిడిని 2018 సెప్టెంబర్ 12న అప్పటి ప్రతిపక్షనేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. వీరు అనేక పేపర్లు ప్రజంటేషన్ చేశారు. వీరి శిక్షణలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. ఇదిలా ఉండగా ప్రేమానందం మాస్టారుకు ఆణిముత్యం ఉగాది పురస్కారం రావడం పట్ల ఆంధ్రా యూనివర్సిటీలో సహచర సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

విజయవాడ: బీసీలను టీడీపీ ఓటుబ్యాంకుగానే చూసిందని.. వారి అభివృద్ధికి పాటు పడలేదని దేవదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బీసీల ఎదుగుదలను ఓర్చుకోలేక నారా లోకేష్ అనుచరులు అడ్డుపడటమే అందుకు నిదర్శనమని ఆరోపించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మంత్రి వెల్లంపల్లి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. రోజుకో వార్డులో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టిపెడుతున్నారు. మంగళవారం 26వ డివిజన్ లో మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించిన మంత్రి.. సమస్యలపై ఆరాతీసారు. ఈ సందర్భం గా మీడియాతో మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో సీఎం వైఎస్ జగన్ కచ్చితమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను హెచ్చరించారు. టీడీపీ నేతలు సైంధవుల్లా అడ్డుపడ్డారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుంటే ప్రతిపక్ష టీడీపీ మోకాలడ్డే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

# కరోనాను నియంత్రించండి

- గల్ఫ్ దేశాల్లో వైరస్ విస్తరిస్తోంది

- వ్యాధి నియంత్రణపై సీఎం జగన్ సమీక్ష



అమరావతి: కరోనా వైరస్ నియంత్రణపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం వచ్చిందని సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో కోవిడ్-19 కేసు నమోదయ్యిందని ఆయన గుర్తు చేశారు. గల్ఫ్ దేశాల్లో వైరస్ బాగా విస్తరిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ కేసు నమోదు కాలేదని, ప్రజలను ఆందోళనకు గురిచేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కానీ, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం వెల్లడించారు. జిల్లా ఆస్పత్రుల్లో ఐసోలేషన్ సెంటర్ల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**ముందస్తుగా సన్నద్ధం కావాలి..**

'సిబ్బందికి శిక్షణ చాలా ముఖ్యం. వైద్యాధికారులను కలుపుకుని శిక్షణ కార్యక్రమాలపై కార్యాచరణ ముఖ్యం. ప్రజలను చైతన్యం చేయాలి. కరోనా వైరస్ ఎలా వస్తుంది? వస్తే ఏం చేయాలి? అన్నదానిపై ప్రచారం చేయాలి. ప్రతి గ్రామ సచివాలయంలో కరపత్రాలను అతికించాలి. బాడీ మాస్కలు, మౌత్ మాస్కులను అందుబాటులో ఉంచుకోవాలి. ఆర్డర్లు ఇప్పటినుంచే ఇస్తే మంచిది. అప్పటికప్పుడు ఆందోళన చెందే కన్నా.. ముందస్తుగా సన్నద్ధం కావాలి'అని సీఎం పేర్కొన్నారు.

**రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల ఏర్పాటు**

కరోనా వైరస్‌పై వైద్యారోగ్యశాఖ కార్యదర్శి జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు వివరాలు అందించారు. కేవలం 5 శాతం కేసుల్లో మాత్రమే కరోనా వల్ల ప్రమాదకర పరిస్థితులున్నాయని ఆయన తెలిపారు. వయోవృద్ధులు ఎక్కువగా విషమ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సార్స్‌ను మనం వియవంతంగా ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా డాక్టర్ జవహర్‌రెడ్డి గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు, ఐసోలేషన్ ప్రక్రియ ముఖ్యమైందని ఆయన స్పష్టం చేశారు. కరోనాను ఎదుర్కొనేందుకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తామని, రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందిన దేశాలనుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక ద ృష్టి పెట్టినట్టు జవహర్‌రెడ్డి పేర్కొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ముమ్ముందు

# ప్రజా సేవకే అంకితమౌతా

ఎల్లమ్మతల్లికి మొక్కులు తీర్చుకున్న డా పీవీఆర్ దంపతులు



పూర్ణామార్కెట్: శాఖ దక్షిణ నియోజకవర్గంలోని 29వ వార్డు కెప్టెన్ రామారావు జంక్షన్‌లో కొలువై ఉన్న శ్రీ ఎల్లమ్మ తల్లి వార్షిక మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం అమ్మవారిని విశేష అలంకరణ గావించి అధిక సంఖ్యలో మహిళలు తప్పెట్లు, తాళాలు, మేళ వాయిద్యాల నడుమ భారీ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి అభిషేకించారు. ఈ ఉత్సవాలలో ప్రముఖ వైద్యులు, కళా ఆసుపత్రి అధినేతలు డా. పైడి వెంకట రమణ మూర్తి, డా. పైడి కళావతి దంపతులు అత్యంత భక్తి శ్రద్ధలతో పసుపు నీళ్ల బిందెలను మోసుకుంటూ వెళ్లి అమ్మవారికి విశేష అభిషేకాలను గావించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డా. పైడి వెంకట రమణమూర్తి దంపతులను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు డా. వెంకట రమణ మూర్తి దంపతులకు వేదాశీర్వచనం గావించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా డా. పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ శ్రీ ఎల్లమ్మ తల్లి వార్షిక మహోత్సవాలను ఆలయ కమిటీ, స్థానిక నాయకులు సంయుక్తంగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఇదే స్ఫూర్తితో అమ్మవారి ఆశీస్సులతో ముమ్ముందు అమ్మవారి సేవకు, ప్రజా సేవకు తనవంతు సహాయ సహకారాలనందిస్తానని డాక్టర్ పీవీఆర్



తెలియజేశారు. అనంతరం డా. పీవీఆర్ దంపతులను ఆలయ కమిటీ వారు, స్థానిక నాయకులు దుశ్శాలువ, గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికీ

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు

31వార్డులో 235వ సచివాలయాన్ని సందర్శించిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం: విశాఖ ఉత్తర నియోజకవర్గం 31వ వార్డు రైల్వే న్యూ కోలని, రెల్లి వీది సచివాలయం నంబర్ 235ను విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు సందర్శించి అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయాలని సచివాలయ మరియు వాలంటరీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ, ప్రభుత్వ అధికారులు, 32వ వార్డు మాజీ కార్పొరేటర్ బానాల శ్రీను, 31వార్డు అధ్యక్షుడు షేఖ్ జుబేర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, అక్బర్, నాగమణి, విశ్వనాధ రాజు, వాసు, రాణి తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com